TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 73 | ఆదివారం 9-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

### కుటుంబంలో మహిళదే

## కీలక పాత్ర: నారా భువనేశ్వరి

### ఎన్టీఆర్ భవన్‌లో స్త్రీ శక్తి హస్తకళ స్టోర్ ప్రారంభం



**హైదరాబాద్, నవంబరు 8:** కుటుంబంలో మహిళదే కీలక పాత్ర అని ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చెప్పారు. అమ్మగా, చెల్లిగా, భార్యగా బాధ్యతలు నిర్వహించడం సృష్టి గొప్పదనమని, ప్రేమ, ధైర్యం మహిళల్లోనే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో స్త్రీశక్తి హస్తకళ స్టోర్‌ను భువనేశ్వరి ప్రారంభించారు. ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 511 మంది మహిళలు ఎంబ్రాయిడరీ, టైలరింగ్ వంటి విభాగాల్లో శిక్షణ పొందారు. ఇక్కడి ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం తొలి స్త్రీశక్తి స్టోర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో వచ్చే లాభం మహిళలకేనని, ఎన్టీఆర్ ట్రస్టు ఒక్క పైసా తీసుకోదని భువనేశ్వరి స్పష్టం చేశారు.

## గోపీనాథ్ మృతిపై దర్యాప్తు చేయండి

### రాయదుర్గం పీఎసలో ఆయన తల్లి ఫిర్యాదు

**రాయదుర్గం, నవంబరు 8:** తన కుమారుడి మృతిపై దర్యాప్తు చేయాలని.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తల్లి మహానందకుమారి (92) శనివారం రాత్రి రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోపీనాథ్ మృతికి కారణాలపైన, ఆయన పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన వాళ్ల నిర్లక్ష్యంపైన విచారణ జరపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తన కొడుకు మృతి వెనక.. నిర్లక్ష్యం, సరిగ్గా చూసుకోకపోవడంతోపాటు మరింకేదో ఉన్నట్లు అనుమానంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గోపీనాథ్ అనారోగ్యంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్స్‌లో ఈ ఏడాది జూన్ 5న చేరారని.. జూన్ 6న తాను ఆస్పత్రికి వెళ్తే తన కుమారుణ్ని చూడ్డానికి సెక్యూరిటీ సిబ్బంది తనను అనుమతించలేదని, గోపీనాథ్ కుమార్తె దిశిర రాతపూర్వకంగా వారికి ఇచ్చిన ఆదేశాలే ఇందుకు కారణమని ఆమె వాపోయారు. జూన్ 8న గోపినాథ్ చనిపోయినట్లు ఆస్పత్రి ప్రకటించిందని.. అంతకు ముందే గోపినాథ్ చనిపోయినప్పటికీ, ఆస్పత్రివర్గాలు ఆలస్యంగా ప్రకటించినట్లు తెలుస్తోందని ఫిర్యాదులో ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీఎం.. వీధి రౌడీ భాష మార్చుకో!

**మీరు మాట తప్పి కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తారా?: కవిత**



**వరంగల్, నవంబరు 8 :**
సీఎం వీధి రౌడీ భాషను మార్చుకోవాలని, కాలేజీ యాజమాన్యాల తాట, తోలు తీస్తానని మాట్లాడటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా సీఎం మాట్లాడారని దుయ్యబట్టారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు ప్రాంతాల్లో చేపట్టిన ‘జాగృతి జనంబాట’లో కవిత మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కాలేజీలను తెలంగాణలో పెట్టకపోతే.. లోన్లు తీసుకుని పైసా పైసా పెట్టి ఇక్కడ డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ విద్యార్థులకు విద్యను అందించినందుకు వారి తాట తీస్తారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1,800 కాలేజీలుంటే.. రెండు కాలేజీల పేర్లే సీఎం చెప్పారని, ఆ రెండు కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే అనుమతులు ఇవ్వొద్దన్నారు. కానీ, మిగతా కాలేజీలు ఏం తప్పు చేశాయని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పి వారినెలా బెదిరిస్తారంటూ సీఎంను ప్రశ్నించారు. తన మాటే జీవోతో సమానమన్న రేవంత్.. వరంగల్ వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చి 15 రోజులైనా ఇప్పటికీ నయా పైసా నిధులు ఇవ్వలేదన్నారు.



# రేవంత్, కేసీఆరే బ్యాడ్ బ్రదర్స్

## వారిద్దరూ తెలంగాణ పాలిట శాపం..

**- వారికి మూడో బ్యాడ్ బ్రదర్‌గా అసదుద్దీన్ తోడయ్యారు - సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం**

**హైదరాబాద్, నవంబరు 8:**
సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లే బ్యాడ్ బ్రదర్స్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఇద్దరూ తెలంగాణ పాలిట శాపంగా మారారని, వీరికి మూడో బ్యాడ్ బ్రదర్‌గా అసదుద్దీన్ ఒవైసీ తోడయ్యారని ఆరోపించారు. కేటీఆర్, కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కేసీఆర్, అసదుద్దీన్, సోనియా కుటుంబమే తెలంగాణ పాలిట బ్యాడ్ బ్రదర్స్ అని అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్‌తో కలిసి కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. తెరచాటు రాజకీయాలు చేయడంలో కేసీఆర్, రేవంత్ దిట్ట అని, వారిద్దరూ తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని ఆరోపిం చారు. ఎంఐఎంను పెంచి పోషించి, వారి కనుసైగల్లో, వారి ఆలోచనలను అమలు చేస్తున్నారని విమర్శించారు.

తమ వైఫల్యాలను, అసమర్థతను కప్పిపుచ్చుకు నేందుకు కేంద్రంపై, బీజేపీపై నెపం మోపుతున్నారని మండిపడ్డారు. “అవినీతి కేసుల నుంచి కేసీఆర్‌ను కాపాడుతున్నది మీ అధినాయకత్వం కాదా? మీ నాయకత్వం, బీఆర్ఎస్ ఢిల్లీలో ఒప్పందం చేసుకున్న విషయం వాస్తవం కాదా? చీము, నెత్తురు ఉంటే, దమ్ము ధైర్యం ఉంటే బీజేపీ, బీఆర్ఎస్ ఏ విషయంలో ఒక్కటయ్యాయో ముఖ్యమంత్రి నిరూపించాలి” అని కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, విద్యుత్ కొనుగోళ్ల కేసు ఏమైందని, ఒక్క బీఆర్ఎస్ నేతపైనైనా చర్యలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. గడచిన పదేళ్లలో మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన నిధులను మరోసారి గణాంకాలతో సహా వివరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, వినే ధైర్యం రేవంత్‌కు, కేటీఆర్‌కు ఉందా? అని సవాల్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని రేవంత్ ఆరోపించడం దిగజారుడు రాజకీయమని, కాంగ్రెస్ ఓడిపోతుందనే భయంతో ముఖ్యమంత్రి సోయి తప్పి మాట్లాడుతు న్నారని విమర్శించారు.

## కిషన్‌రెడ్డి, రేవంత్‌ది ఫెవికాల్ బంధం

**ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం.. ఉత్తి మాటే: హరీశ్**



హైదరాబాద్, నవంబరు 8 : కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డిది ఫెవికాల్ బంధమని, బీజేపీతో అంటకాగుతున్న సీఎం.. ఢిల్లీలో చీకటి ఒప్పందాలు చేసుకుంటు న్నారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దొంగే దొంగ అన్నట్టుగా సీఎం తీరు ఉందని విమర్శించారు. బిహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారన్న ఆరోపణలతో ఢిల్లీలోని భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ దాడులు జరిగాయని, గతంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఈడీ దాడులు జరిగాయని.. ఆ వివరాలు ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం ఉత్తి మాటేనని విమర్శించారు. కాంగ్రెస్ చేతలన్నీ బడా బాబులకు వంత పాడేలా ఉన్నాయని మండిపడ్డారు. “రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రెండు రూపాయలూ ఇవ్వని కాంగ్రెస్ సర్కారు.. బడా కాంట్రాక్టర్లకు మాత్రం భారీగా బిల్లులు చెల్లించింది. సీఎంకు పిల్లల చదువులు ముఖ్యమా? కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లు ముఖ్యమా?” అని నిలదీశారు. ఉద్యోగులకు ఐదు డీఏలను పెండింగ్‌లో పెట్టిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని విమర్శించారు. పీజేఆర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెసకు లేదన్నారు. అంబేద్కర్ పేరుందనే సచివాలయానికి రావడం లేదని ఆరోపించారు. వెంకటేశ్వరస్వామి కల్యాణం పేరుతో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ చీరలు, సారెలు పంచుతోందని, ఎన్ని చేసినా ఓటర్లు లైన్లు కట్టి బీఆర్ఎసకే ఓటేయాలని డిసైడ్ అయ్యారన్నారు. కాగా, కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి.. మోదీ శిష్యులేనని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ప్రణాళికా బద్ధంగా అక్రమాలకు పాల్పడుతోందని దాసోజు శ్రావణ్ కుమార్ ఆరోపించారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి..

**జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను గెలిపించాలి**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**శ్రీనగర్ కాలనీ నవంబరు 8:**
అన్ని వర్గాల అభివృద్ధి కోసం, పేదరికంలో ఉన్న వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు, వారిని ముందుకు నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ క్రైస్తవ ప్రతినిధులు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ లౌకికవాద పునాదుల మీద ఏర్పడిందని చెప్పారు. సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తోందన్నారు. ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించడం కోసం వచ్చిన క్రైస్తవ సోదరులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నవీన్ గెలుపునకు ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజ హితం కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి వంచన లేకుండా పని చేస్తున్నదన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

## న్యూస్ పేపర్‌లో పిల్లలకు మధ్యాహ్న భోజనం!

- మధ్యప్రదేశ్‌లోని ఓ బడిలో ఘటన
- నా హృదయం ముక్కలైంది: రాహుల్



**న్యూఢిల్లీ, నవంబరు 8:** మధ్యప్రదేశ్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు న్యూస్ పేపర్ ముక్కల్లో మధ్యాహ్న భోజనం తింటున్న ఓ వీడియోను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్‌లో షేర్ చేశారు. షియోపూర్ జిల్లా హల్పూర్ గ్రామంలోని ఓ మాధ్యమిక పాఠశాలలో ఈ ఘటన వెలుగుచూసింది. బడి కాంపౌండ్‌లో చెత్తాచెదారం మధ్య పిల్లలు వరుసగా కూర్చొని న్యూస్ పేపర్ ముక్కల్లో ఉన్న ఆహారాన్ని తింటున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వీడియోలోని దృశ్యాలను చూసి తన హృదయం ముక్కలైందని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు అయిన ఏ పాపం ఎరుగని చిన్నారులకు కనీసం ప్లేట్లలో భోజనం చేసే గౌరవం కూడా దక్కకూడదా? అంటూ రాహుల్ హిందీలో ట్వీట్ చేశారు. మధ్యప్రదేశ్‌ను 20 ఏళ్లకు పైగా ఏలుతున్న బీజేపీ.. చిన్నారుల కంచాలను కూడా దొంగిలించిందని ఆరోపించారు. ఇలా చిన్నారుల భవిష్యత్తును నిర్దాక్షిణ్యంగా చిదిమేస్తున్నందుకు మధ్యప్రదేశ్ సీఎం, ప్రధాని మోదీ సిగ్గుపడాలి అని రాహుల్ మండిపడ్డారు. పీఎం పోషణ్ పథకం కింద ఓ స్వయం సహాయక బృందానికి హల్పూర్ పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజనం వడ్డించే కాంట్రాక్టును అప్పగించారు. తాజా వీడియో నేపథ్యంలో జిల్లా కలెక్టర్, సదరు స్వయం సహాయక బృందాన్ని ఆ బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు ప్రకటించారు. కాగా, మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు శనివారం ఈ పాఠశాలకు స్టీల్ ప్లేట్లను పంపించారు.



# వరద బాధితులకు సహాయం ఎక్కడ?

## - సమ్మయ్య నగర్‌లో కుటుంబాలను పరామర్శించిన కవిత





**హన్మకొండ, నవంబర్ 08:** వరదలతో నష్టపోయిన కుటుంబాల పరిస్థితిని తెలుసుకునేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శనివారం హన్మకొండలోని సమ్మయ్య నగర్‌ను సందర్శించారు. "జాగృతి జనంబాట" కార్యక్రమం భాగంగా బాధితులను కలుసుకుని వారి ఆవేదనను ఆత్మీయంగా విన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హన్మకొండ వచ్చి హామీలు ఇచ్చి 15 రోజులు గడిచినా, ఒక్క కుటుంబానికీ సహాయం అందలేదని విమర్శించారు. "ముఖ్యమంత్రి మాట గవర్నమెంట్ ఆర్డర్‌లా ఉంటుందని గతంలో ఆయనే అన్నారు. అయితే ఇక్కడ ఇచ్చిన మాటలు అమలులో కనిపించడం లేదు" అని కవిత వ్యాఖ్యానించారు. వరదల వల్ల ఇళ్లలో సామాను నష్టం, జీవనోపాధి దెబ్బతినడం, పిల్లల చదువుపై ప్రభావం వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం, పునర్వాస చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు మాటలు కాదు, మంచినీళ్లు, ఆహారం, పరిహారం, పునరావాసం వంటి చర్యలు కావాలి. తెలంగాణ జాగృతి ఎప్పటికీ ప్రజల పక్షానే నిలుస్తుంది. బాధిత కుటుంబాల కోసం మా మద్దతు కొనసాగుతుంది అని కవిత హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ఈ ఉపఎన్నిక కీలకం

## - ఓటు హక్కు వినియోగించాలని పిలుపునిచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, నవంబర్ 08:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రాంత అభివృద్ధికి అవకాశంగా వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ సమయంలో, జూబ్లీహిల్స్ ప్రాంతానికి మరింత అభివృద్ధి సాధించడానికి ఇదే సరైన సమయం అని ఆయన వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం. గతంలో కంటోన్‌మెంట్ ఉపఎన్నికల్లో అభివృద్ధి ఆశయంతో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టారు. అలాగే ఈసారి కూడా జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు, యువకుడు, విద్యావంతుడు కావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో ఉపయుక్తమని పేర్కొంటూ, ఆయనకు తమ అమూల్యమైన ఓటు వేయాలని ప్రభాకర్ కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపగల యువ నాయకత్వం అవసరమని గుర్తు చేశారు. నవంబర్ 11న జరగనున్న ఉపఎన్నికలో పోలింగ్ పట్ల ప్రజల్లో మరింత ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఓటరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించి ప్రజాస్వామ్య బలపరచాలని పిలుపునిచ్చారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి..

# వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



**ఇబ్రహీంపట్నం :** రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టిఅధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు. రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నా రు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధా నానికి శ్రీకారం చుట్టింది. వరిసా గులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూప ుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది. సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకు ంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ. 400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

# మానవత్వం మే మనిషికి ఓనా

## మానవత్వం చూపిన మంజుల....

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరల బ్రెడ్, బిస్కెట్స్ పంపిణీ







**తొవ్వ, ప్రతినిధి. నవంబర్ 09:** ఇటీవల భారీ వర్షాల వల్ల ఏర్పడిన వరదల కారణంగా గోపాలపురం, సమ్మయ్య నగర్, ఇంజనీర్స్ కాలనీ లోని లోతట్టు ప్రాంతాల్లో నివాసాలు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాలకు తన వంతు సాయంగా సామాజిక బాధ్యత తో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అండ్ హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు... దాదాపు 50 కుటుంబాలకు ఆమె



సహాయం అందించి తనకు తోచినంతలో సాయం చేస్తున్నానని, తన పనిలో ఆత్మీయులు కూడా అందించారని ఏది సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ... వరదల కారణంగా నిరాశ్రయులు ఐన వారి పరిస్థితి దుర్భరంగా ఉందని దయగుణం ఉన్న వారు వారికి తోచిన విధంగా సాయం అందించాలని కోరారు.. గతంలో కూడా వందకు పైగా వరద బాధిత కుటుంబాలకు సాయం అందించారు...





## సస్యరక్షణ చర్యలతోనే

# మిర్చి అధిక దిగుబడులు



రాష్ట్రంలో అకాల వర్షాలు ,ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిర్చిలో తగు సస్యరక్షణ చర్యలు చేపడితే, అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఇటీవల రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తుండడంతో మిర్చితో పాటు ఇతర పంటలు అపార నష్టాలకు గురైతున్నాయని, వాటిలో సస్యరక్షణ చర్యలు చేపడితే, అధిక దిగుబడులు పొందవచ్చని ఆయన సూచించారు. ప్రధానంగా మిర్చిలో ఆకు ముడత, వెర్రి తెగులు, మవ్వకుళ్లు తెగుళ్లు ఆశిస్తున్నాయని, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పూత పిందె రాలిపోతుందని, ఆకు ముడత ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు. మిర్చిలో ఆకుముడిత తెగులు జెమిని వైరస్ వల్ల వస్తుందని, ఇది పంట తొలి దశ నుంచి కోత వరకు ఎప్పటికైనా ఆశించవచ్చని తెలిపారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండి, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నప్పుడు, రాత్రి వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుందన్నారు. ఎక్కువగా ఆకు ముడత లేత ఆకుల పైన వైరస్ సోకిన మొక్కల ఆకులు చిన్నవిగా మారి ముడుచుకొని పోయి పడవ ఆకారంలో కనిపిస్తాయని చెప్పారు. ఆకుల ఈనెలు ఆకుపచ్చగా ఉంటూ, ఈనెల మధ్య భాగం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఆకు ముడత తెగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు తెల్ల దోమ వలన వ్యాపిస్తుంది. ప్రస్తుతం విత్తన శుద్ధి చేసే వారికి కిలో విత్తనానికి ఇమిడా క్లోరిప్రైడ్ 6 మిల్లి లీటర్లు. పంట నాటిన 20 రోజుల నుంచి వేప నూనె 1500 పీపీఎం 5 మిల్లీ గ్రాములు లీటర్ నీటిలో కలిపి పది రోజుల ఒకసారి పిచికారి చేయాలని ఆయన సూచించారు. పొలం చుట్టూ జొన్న మొక్కల్ని 2-3 వరుసలు కంచెప్పంటగా పెంచితే పక్క పొలం నుంచి వ్యాపించే రసం పీల్చే పురుగులు అరికట్టవచ్చు అన్నారు. నత్రజని భాస్వరం పొటాష్ చెరువులను సిఫారసు చేసిన మోతాదులో పిచికారీ చేయాలన్నారు గట్ల మీద వైరస్ మొక్కలను స్థావరాలుగా ఉన్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు నిర్మూలించాలన్నారు. పంట మార్పిడి పద్ధతులు పాటించాలి అన్నారు. ప్రస్తుతం పంట పరిస్థితిని సమీపంలోని వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులను సంప్రదించి తగు మోతాదు మందులను పిచికారి చేయాలని సూచించారు.

# రేవంత్ రెడ్డి నాయకత్వ శైలి

## తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకం?



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో రేవంత్ రెడ్డి ప్రవేశంతో మార్పు అనే పదానికి కొత్త అర్థం వచ్చిందనడం అతిశయోక్తి కాదు. ధైర్యంగా మాట్లాడటం, ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకోవడం, కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగే శైలి ఇవి ఆయన ప్రత్యేకతలు. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా, ఆయన నాయకత్వం రాష్ట్ర రాజకీయాలపై చూపిన ప్రభావాన్ని పరిశీలించుకోవడం సముచితం.

రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యంగా కనిపించే విషయం ఓపెన్ కమ్యూనికేషన్ స్టైల్. రాజకీయాల్లో లేని అస్పష్టతను, నీటిలో చేపలా తిరిగే తూనీగ మాటలను పక్కనబెట్టి, నేరుగా మాట్లాడే విధానం ప్రజలకు చేరువ చేసింది. జనసమస్యలను అట్టడుగునకు వెళ్లి అర్థం చేసుకుని, వెంటనే స్పందించడం ద్వారా ప్రజల్లో "మనవాడే నాయకుడు" అనే భావన ఏర్పడింది.మరొక ముఖ్య అంశం సాహస నిర్ణయాలు తీసుకునే ధైర్యం. పాలనలో మార్పులను తీసుకురావడంలో ఆయన చూపుతున్న వేగం, ప్రశ్నను చూసి వెంటనే నిర్ణయం తీసుకునే శైలి, ప్రభుత్వం యంత్రాంగాన్ని యాక్టివ్ చేసేందుకు కారణమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ వేగంలో కొన్ని నిర్ణయాలు వివాదాలకు దారి తీసిన సందర్భాలు కూడానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సంతులనం పాటించడం, సమగ్ర చర్చకు అవకాశం ఇవ్వడం భవిష్యత్తులో మరింత అవసరం.

అయితే, విమర్శలు కూడా ఉన్నాయి. అధిక ఆత్మవిశ్వాసం వల్ల కొన్ని సందర్భాల్లో ఆగ్రహం, కఠిన వ్యాఖ్యలు బయటపడుతున్నాయనే అభిప్రాయం ఉంది. ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే క్రమంలో ప్రయోగించే పదజాలం అధికార ప్రతిష్టకు కొన్నిసార్లు పరీక్షగా మారుతున్నది. రాజకీయ స్థిరత్వం కోసం మితభాషణ, సహనం కూడా నాయకుడి లక్షణాలే అన్నది గుర్తుంచుకోవాల్సిన అంశం.

రేవంత్ రెడ్డి నాయకత్వం **Telangana** రాజకీయాలకు యువత, చైతన్యం, స్పష్టత, ఆత్మవిశ్వాసం అనే నాలుగు ప్రధాన గుణాలను తీసుకువచ్చింది. కానీ దీర్ఘకాల పాలనలో సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ శైలిని మరింత మేధోపరమైన దౌత్యంతో మిళితం చేయడం అవసరం. ప్రజా అంచనాలు పెరుగుతున్న ఈ సమయంలో, నిర్ణయాల్లో తీరుబడి, సమన్వయం, సమగ్రత పెరిగితే ఆయన నాయకత్వం తెలంగాణలో సుస్థిరమైన మార్పుకు మార్గం చూపగలదు. మొత్తానికి, రేవంత్ రెడ్డి నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త శకాన్ని ప్రారంభించింది. ఇప్పుడు ఈ శకం ఎంతకాలం కొనసాగి, తెలంగాణను ఏ దిశలో నడిపించనుందోఅదే చూడాల్సిన ఆసక్తికర అంశం.



**వ్యాసకర్త**
**సమ్మిగౌడ్ చిలువేరు**
కాంగ్రెస్ నాయకులు. కేసముద్రం
**SGF FOUNDETION FOUNDER**

# కుప్పకూలిన ఎయిర్‌టెల్ స్టాక్..




**న్యూఢిల్లీ, నవంబర్ 8**

భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో సెషన్‌లో కూడా నష్టాల్లోనే ముగిసిన సంగతి తెలిసిందే. ఆరంభంలో భారీ నష్టాల నుంచి తేరుకొని చివరకు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అయితే ఇక్కడ చాలా రోజుల తర్వాత దిగ్గజ టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్ స్టాక్ భారీగా పతనమైంది. ఒక్క బ్లాక్ డీల్‌తో కోట్లాది షేర్లు చేతులు మారాయి. దీంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిని స్టాక్ పడిపోయినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో.. భారత స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్ నష్టాల్లోనే ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపరులు కూడా అమ్మకాలు కొనసాగించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే సూచీలు శుక్రవారం రోజు చివరకు నష్టాల్లోనే ముగిశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 95 పాయింట్ల పతనంతో 83,216 వద్ద సెషన్ ముగించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ స్వల్పంగా 17 పాయింట్లు తగ్గి 25,492 వద్ద స్థిరపడింది. ఇంకా సెషన్ ఆరంభంలో ఎక్కువ నష్టాలతోనే ప్రారంభమైనా.. ఆఖర్లో దేశీయ సంస్థాగత మదుపరుల నుంచి కొనుగోళ్లు రావడంతో ప్రభావం తగ్గించుకున్నాయి. అయితే ఇక్కడ శుక్రవారం సెషన్‌లో ప్రధానంగా మాట్లాడుకోవాల్సింది టెలికాం దిగ్గజ సంస్థ.. భారతీ ఎయిర్‌టెల్ గురించి. అవును ఈ స్టాక్ భారీగా పతనమైంది. గురువారం రోజు ఈ స్టాక్ రూ. 2094.90 వద్ద ముగియగా.. 2 శాతానికిపైగా నష్టంతో రూ. 2048 వద్ద ఓపెన్ అయింది. అక్కడి నుంచి మరింత పతనం అవుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇంట్రాడేలో ఏకంగా 5 శాతం వరకు తగ్గి రూ. 1995.60 వద్ద సెషన్ కనిష్టాన్ని నమోదు చేసింది. చివరకు 4.46 శాతం నష్టంతో రూ. 2001.50 వద్ద సెషన్ ముగించింది. ఎయిర్‌టెల్ స్టాక్ ఒక్కరోజులో ఇంత పడిపోవడం చాలా రోజుల తర్వాత జరిగింది. కంపెనీ మార్కెట్ వాల్యూ కూడా రూ. 12 లక్షల కోట్ల మార్కు దిగి రూ. 11.99 లక్షల కోట్ల వద్ద స్థిరపడింది. ఇటీవల రాణిస్తూ వచ్చిన స్టాక్ దీనికి ముందటి రోజే రూ. 2135.60 వద్ద జీవన కాల గరిష్ట స్థాయిని తాకింది. అక్కడి నుంచి ఒక్కసారిగా కుదేలైందని చెప్పొచ్చు. ఈ స్టాక్ 52 వారాల కనిష్ట ధర రూ. 1511 గా ఉంది. బ్లాక్ డీల్ కారణంగానే ఇలా జరిగింది. భారతీ ఎయిర్‌టెల్‌లోని సుమారు 0.8 శాతం తన వాటాను సింగపూర్ టెలీకమ్యూనికేషన్స్ (సింగ్‌టెల్).. నవంబర్ 7న ఉదయం బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది. ఈ క్రమంలోనే మొత్తం 5.1 కోట్లకుపైగా షేర్లు చేతులుమారాయి. ఇక్కడ ఒక్కో షేరును రూ. 2030 (కిందటి సెషన్‌తో పోలిస్తే 3.1 శాతం డిస్కౌంట్ ధర) చొప్పున విక్రయించగా ఈ డీల్ మొత్తం విలువ రూ. 10,300 కోట్లుగా తెలుస్తోంది. దీంతో స్టాక్ ఒక్కసారిగా భారీగా పడిపోయిందన్నమాట. వాటా విక్రయం తర్వాత.. ఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 27.5 శాతానికి తగ్గింది. ఈ వాటా విలువ సుమారు రూ. 3.46 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. బ్లాక్ డీల్ అంటే.. మార్కెట్ ట్రేడింగ్ ప్రారంభ సమయంలో రెండు పక్షాల పరస్పర అంగీకారంతో షేర్ల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి.

# జియో వర్సెస్ ఎయిర్‌టెల్..

**న్యూఢిల్లీ, నవంబర్ 8**

మీకు ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ప్రీపెయిడ్ సిమ్‌తో కూడిన డ్యూయల్ సిమ్ ఫోన్ ఉంటే? రీఛార్జ్ చేస్తున్నప్పుడు ఎయిర్‌టెల్, జియో మధ్య ఏది ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుందో మీరు ఆలోచించాలి. రెండు కంపెనీలు ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం రూ. 299 రీఛార్జ్ ప్లాన్‌లను కలిగి ఉన్నాయి. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ఏ కంపెనీ జియో లేదా ఎయిర్‌టెల్ రూ. 299 కి ఎక్కువ డేటాను అందిస్తుంది?299 రూపాయల రిలయన్స్ జియో ప్లాన్‌ను కొనుగోలు చేస్తే మీకు రోజుకు 1.5 జీబీ హై స్పీడ్ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్, కంపెనీ నుండి రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి.

**ప్లాన్ చెల్లుబాటు:**

ఇది రిలయన్స్ జియో నుండి 28 రోజుల చెల్లుబాటుతో కూడిన రూ. 299 జియో ప్రీపెయిడ్ ప్లాన్. 28 రోజుల చెల్లుబాటు, 1.5**GB** రోజువారీ డేటాతో ఈ ప్లాన్ మొత్తం 42**GB** హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ జియో టీవీ, జియో **AI** క్లౌడ్ యాక్సెస్‌తో సహా అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

ఎయిర్‌టెల్ 299 ప్లాన్ వివరాలు:

మరోవైపు ఎయిర్‌టెల్ మీకు రూ.299కి రోజుకు 1 **GB** హై స్పీడ్ డేటాను మాత్రమే అందిస్తుంది. ఈ ప్లాన్‌తో పాటు మీకు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 **SMS** లు లభిస్తాయి.

ప్లాన్ చెల్లుబాటు:

జియో లాగానే, ఈ ప్లాన్ కూడా వినియోగదారునికి 28 రోజుల చెల్లుబాటును అందిస్తుంది. 28 రోజుల చెల్లుబాటు, 1 **GB** రోజువారీ డేటాతో ఈ ప్లాన్ మొత్తం 28**GB** హై-స్పీడ్ డేటాను అందిస్తుంది.




తేడా ఏంటి?

ఎయిర్‌టెల్, జియో ప్లాన్‌ల ధరలు ఒకేలా ఉన్నప్పటికీ, అందించే సమాచారంలో గణనీయమైన తేడాలు ఉన్నాయి. జియో ప్రీపెయిడ్ వినియోగదారులకు 42**GB** డేటాను అందిస్తోంది. అదే ఎయిర్‌టెల్ 28**GB** మాత్రమే అందిస్తోంది. అంటే ఎయిర్‌టెల్ 14**GB** తక్కువ డేటాను అందిస్తుంది.

# పాన్‌కార్డ్ హోల్డర్స్‌కి కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ, నవంబర్ 8**

దీనివల్ల ఫ్యూచర్‌లో వారికి ఆర్థిక లావాదేవీల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు విధించిన గడువు ఇప్పటికే ముగియడంతో, లింక్ చేయని పాన్ కార్డులు నిరుపయోగంగా మారే ప్రక్రియ వేగవంతమైంది. దీనివల్ల వారి ఆర్థిక లావాదేవీలన్నీ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉంది. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 139ఏఏ ప్రకారం ప్రతి ఒక్కరూ తమ పాన్‌కార్డును ఆధార్‌తో తప్పనిసరిగా అనుసంధానం చేయాలి. పన్ను ఎగవేతలను అరికట్టడం, నకిలీ పాన్ కార్డులను ఏరివేయడం, పారదర్శకమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ నిబంధనను తీసుకొచ్చింది. పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ, ఇంకా లక్షలాది మంది ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు. గడువు ముగిసిపోవ డంతో, ఇప్పుడు వీటిని లింక్ చేసుకోవాలంటే తప్పనిసరిగా రూ.1000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పాన్‌కార్డ్ రద్దయితే మీరు చట్ట ప్రకారం పాన్ కార్డు లేని వ్యక్తిగానే పరిగణిం చబడతారు. ఫలితంగా మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయలేరు. మీకు రావాల్సిన పన్ను రిఫండ్లు నిలిచిపోతాయి. మీ జీతం, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ, ఇతర ఆదాయాలపై అధిక రేటుతో టీడీఎస్ కట్ అవుతుంది. రూ.50,000 మించిన బ్యాంకింగ్ లావాదేవీలు జరపడం కష్టమవు తుంది. కొత్తగా డీమ్యాట్ ఖాతా తెరవలేరు. ఆస్తుల క్రయవిక్రయాల్లో ఆటంకాలు ఎదుర్కోవాల్సి




వస్తుంది. వాహనాలు కొనడం లేదా అమ్మడం వంటి రిజిస్ట్రేషన్ ప్రక్రియలు నిలిచిపోతాయి. అయితే ఈ సమస్య నుంచి బయటపడేందుకు ఇంకా ఛాన్స్ ఉంది. రూ.1000 జరిమానా చెల్లించి, పాన్‌ను తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబం ధనలను తేలికగా తీసుకోకుండా, వెంటనే మీ పాన్–ఆధార్ లింకింగ్ స్టేటస్‌ను చెక్ చేసుకోండి. ఒకవేళ లింక్ చేయకపోతే, వెంటనే చేయటం మంచిది.

# మహిళలకు అండగా కేంద్ర ప్రభుత్వ పథకం..




**న్యూఢిల్లీ, నవంబర్ 8**

దేశంలోని మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ఎదగాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగిని పథకాన్ని తీసుకువచ్చింది. మహి ళలు స్వయం ఉపాధి సాధించాలని, ఆర్థికంగా ఎదగాలని వారికి ఆర్థిక భరోసా ఇస్తోంది. సొంత వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు వడ్డీ లేని రుణాలు లేదా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తోంది. అంతే కాకుండా రుణాల చెల్లింపులో కూడా సబ్సిడీ ఇస్తోంది. మహిళలు స్వంత కాళ్లపై నిలబడి వ్యాపార రంగంలో రాణించాలని కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఈ పథకాన్ని పలు రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కూడా అమలవుతోంది. మహిళలు సొంతంగా చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రారంభించడానికి ఉపయోగపడుతోంది. లోన్ ఎంత వస్తుంది? ఉద్యోగిని పథకం కింద మహిళలు గరిష్టంగా రూ.3 లక్షల వరకు లోన్ వస్తుంది. ఈ రుణానికి మహిళలు ఎలాంటి సెక్యూరిటీ ఇవ్వాల్సిన పని లేదు. ఈ లోన్ తిరిగి చెల్లించడానికి బ్యాంకులు సుమారుగా 3 నుంచి 7 సంవత్సరాల వరకు సమయాన్ని ఇస్తాయి. ఇది తీసుకున్న లోన్ మొత్తం, బ్యాంకు నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. దరఖాస్తు చేయనున్న మహిళ వయస్సు 18 నుంచి 55 ఏళ్ళ మధ్య ఉండాలి. దరఖాస్తుదారు ఇంతకు ముందు ఏ ఆర్థిక సంస్థ నుంచి తీసుకున్న రుణాలకూ ఎగవేతదారుగా ఉండకూడదు. దరఖాస్తుదారు కుటుంబ వార్షిక ఆదాయం సాధారణంగా రూ.2,00,000 మించకూడదు. వితంతువులు, వికలాంగులు, దళిత మహిళలు వంటి కొన్ని వర్గాల మహిళలకు అన్యువల్ ఇన్ కమ్ లిమిట్ వర్తించదు. ఇక కొన్ని రాష్ట్రాల్లో అయితే ఆ రాష్ట్రంలో శాశ్వతంగా నివసిస్తున్నవారై ఉండాలి.

# క్రెడిట్ కార్డు యూజర్లకు గమనిక..




**న్యూఢిల్లీ, నవంబర్ 8**

తమ బ్యాంకు అకౌంట్‌లో జీతం పడే ఉద్యోగులకు.. ఆర్థికంగా కాస్త తోడు ఉండేందుకు, వారికి సహాయంగా ఉంటూనే ఆదాయాన్ని పొందేందుకు బ్యాంకులు క్రెడిట్ కార్డును అందజేస్తుంది. క్రెడిట్ కార్డుతో ముందుగానే కొంత డబ్బును ఇచ్చి, ఆ డబ్బును వాడుకోవడానికి వీలు కల్పిస్తాయి. దీంతో ఉద్యోగి, క్రెడిట్ కార్డుతో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకుంటాడు. తనకు వచ్చిన కార్డు లిమిట్‌లో డబ్బును ఆర్థిక అవసరాలకు ఉపయోగిస్తూ నెల రోజుల సమయంలో ఈఎంఐ ఆప్షన్ తో డబ్బును చెల్లించే అవకాశం ఉంటుంది. దీంతో యూజర్, తమకు నచ్చినంత డబ్బును అవసరానికి ఉపయోగించుకుంటాడు. అయితే క్రెడిట్ కార్డుతో లాభంతోపాటు నష్టాలు కూడా చాలానే ఉన్నాయి. తీసుకున్న డబ్బును సమాయానికి చెల్లించకపోతే భారీగా వడ్డీతో పాటు బ్యాంక్ మనీ రికవరీ ఏజెంటులు ఒత్తిడి చేస్తారు. సమయానికి డబ్బులు చెల్లిస్తే.. మంచి క్రెడిట్ స్కోరు ఉంటుంది. దీంతో తదుపరి ఏదైనా లోన్ తీసుకోవాలనుకుంటే ఇది చాలా ఉపయోగపడుతుంది. అయితే సరైన సమయానికి క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించేవారి డబ్బుల పరిమితిని బ్యాంకులు పెంచుతూ ఉంటాయి. బాధ్యతాయుతంగా ఉన్న కార్డు యూజర్‌కు బ్యాంక్ ఆఫర్ చేసే లిమిట్ పెంచుకోవాలా? తిరస్కరించాలా? అనేది కార్డుదారుని నిర్ణయంపై ఆధారపడి ఉంటుందిఅయితే క్రెడిట్ కార్డుతో లాభంతోపాటు నష్టాలు కూడా చాలానే ఉన్నాయి. తీసుకున్న డబ్బును సమాయానికి చెల్లించకపోతే భారీగా వడ్డీతో పాటు బ్యాంక్ మనీ రికవరీ ఏజెంటులు ఒత్తిడి చేస్తారు. సమయానికి డబ్బులు చెల్లిస్తే.. మంచి క్రెడిట్ స్కోరు ఉంటుంది. దీంతో తదుపరి ఏదైనా లోన్ తీసుకోవాలనుకుంటే ఇది చాలా ఉపయోగపడుతుంది. అయితే సరైన సమయానికి క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించేవారి డబ్బుల పరిమితిని బ్యాంకులు పెంచుతూ ఉంటాయి. బాధ్యతాయుతంగా ఉన్న కార్డు యూజర్‌కు బ్యాంక్ ఆఫర్ చేసే లిమిట్ పెంచుకోవాలా? తిరస్కరించాలా? అనేది కార్డుదారుని నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. క్రెడిట్ స్కోర్ వాడేవారి పర్ఫార్మెన్స్ క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో ద్వారా వెల్లడవుతుంది. యూజర్ కు ఇచ్చిన కార్డు లిమిట్ లో ఎంత శాతం క్రెడిట్‌ను వాడుకున్నామో దాన్నే సీయూఆర్ అంటారు. ఇది 30 శాతం ఉండేలా చూసుకోవాలని నిపుణులు తెలుపుతున్నారు. ఉదాహరణకు మీ కార్డు లిమిట్ రూ.లక్ష ఉన్నట్లయితే నెలకు రూ.30 వేలు లావాదేవీలు చేస్తే యుటిలైజేషన్ రేషియో 30 శాతం ఉంటుంది. ఒకవేళ మీ బ్యాంకు ఆ లిమిట్‌ను రూ.2 లక్షలకు పెంచితే.. మీరు అదే రూ.30 వేలు వాడినట్లయితే సీయూఆర్ 15 శాతం అవుతుంది. అంటే 15 శాతం తగ్గుతుంది. ఇలా తక్కువగా వాడటం వలన మంచి క్రెడిట్ స్కోరు ఉంటుంది. సకాలంలో బిల్లులు చెల్లించడం, బకాయిలు పెండింగ్ లో లేనప్పుడు క్రెడిట్ లిమిట్ ని పెంచుకోవచ్చు. ఒకవేళ బకాయిలు మినిమమ్ అమౌంట్ మాత్రమే కడుతూ ఉంటే లిమిట్ ఇంక్రీజ్ జోలికి వెళ్లకుండా వెళ్లడమే ఉత్తమం

# సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి



**హైదరాబాద్, నవంబర్ 08**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సత్కరించారు. సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సర్వతోముఖ అభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. **“RisingTelangana** 2047” లక్ష్య సాధనలో సీఎం చూపిస్తున్న దిశా నిర్ధేశం రాష్ట్ర పురోగతికి తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆశయాలు నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి విజయపథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరెన్నో విజయాలు సాధిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని పొంగులేటి హృదయపూర్వకంగా ప్రార్థించారు.

# రామ్‌కో సిమెంట్ కంటే కిషన్-రేవంత్ బంధం దృఢం

### జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ వ్యంగ్యం



**హైదరాబాద్, నవంబర్ 08:**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సమీపిస్తున్న వేళ రాజకీయ వ్యాఖ్యలు మరింత కఠినంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య ఉన్న సంబంధాలను ఎద్దేవా చేస్తూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆగ్రహ వ్యాఖ్యలు చేశారు. రామ్‌కో సిమెంట్ కంటే బలమైన బంధం వీరిద్దరిది అని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన బాల్క సుమన్, “కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పెద్దమ్మ–చిన్నమ్మల కొడుకుల్లా ఉంటారు. బీజేపీ సీఎంకు దొరకని అపాయింట్‌మెంట్ రేవంత్‌కు దొరుకుతుంది. బీజేపీ ఎంపీలతో రేవంత్‌కు ఉన్న సన్నిహిత్యం అందరికీ తెలుసు” అని వ్యాఖ్యానించారు. టీడీపీ కాలంలోనే రేవంత్%–%కిషన్‌ల మధ్య సంబంధాలు గాఢమైయ్యాయని అన్నారు. బీజేపీ ఎంపీలు రేవంత్ కోసం పనిచేస్తున్నారని ఆరోపించిన సుమన్, “బండి సంజయ్ తెలంగాణలో రేవంత్‌కు సహాయ మంత్రి వంటివారు. బీజేపీ ఎంపీలు మెంబర్ ఆఫ్ రేవంత్ రెడ్డిలా మారిపోయారు” అని వ్యంగ్యాస్త్రాలు వేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంపై కూడా సుమన్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ తొమ్మిది రోజులు గల్లీగల్లీ తిరుగుతున్నారంటే ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భాష, ప్రవర్తన చూస్తుంటే ఓటమి అవశ్యమని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆరోపిం చిన బాల్క సుమన్, “ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ ఇళ్లపై పోలీసులు రైడ్లు చేశారు. జూబ్లీహిల్స్ పరిధిలో వారి ఇళ్లు లేకపో యినా టార్గెట్ చేశారు. ఎలాంటి సాక్ష్యం లభించలేదని పోలీసులు చెప్పినా, డ్రామా కొనసాగిస్తున్నారు” అని మండిపడ్డారు. కాంగ్రెస్–బీజేపీ కలిసిపోయి పోటీ చేస్తున్న ఉపఎన్నిక ఇదేనని సుమన్ ఆరోపించారు. “జూబ్లీహిల్స్‌లో కుక్కర్లు పంచుతూ, గూగుల్ పే–ఫోన్ పే చేస్తామని ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఎన్నికల కమిషన్, పోలీసులు అధికార పార్టీ ఏజెంట్లలా పనిచేస్తున్నారు. బైండోవర్ చేసిన 140 మందిని ఎన్నికల రోజు బయటకు రానివ్వద్దని కోరుతున్నా” అని అన్నారు. పోలీసులు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇది ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయ శైలిని గుర్తుకు తెస్తోందని వ్యాఖ్యానించిన బాల్క సుమన్, చట్టపరమైన నైతికతకు విరుద్ధంగా పని చేయవద్దని అధికారులకు సూచించారు.

## ర్యాపిడో డ్రైవర్ అసభ్య ప్రవర్తన..
# యువతి కాళ్లు తాకుతూ...



కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఓ ర్యాపిడో డ్రైవర్ అసభ్యకర ప్రవర్తన వెలుగులోకి వచ్చింది. బైక్‌పై యువతిని ఎక్కించుకుని వెళ్తున్న క్రమంలో ఒక చెత్తో బైక్ నడుపుతూ.. మరో చెత్తో యువతి కాళ్లను తాకుతున్నాడు. తొలుత అన్నా.. ఇలా ప్రవర్తించవద్దని యువతి పదే పదే విజ్ఞప్తి చేసింది. అయినా అతడు వినకుండా పదే పదే యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ వేధింపులను ఆ యువతి తన ఫోన్‌లో రికార్డు చేసి సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. గురువారం సాయంత్రం విల్సన్ గార్డెన్ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇక వీడియోలో ఆ యువతి మాట్లాడుతూ.. 'బైక్‌పై వెళ్తున్న టైంలో హఠాత్తుగా అతను నా కాళ్లపై చేతులు వేశాడు. వద్దని ఎంత వారించినా... మళ్లీ మళ్లీ అదే పని చేశాడు. నా గుండె ఆగినంత పనైంది. నాకేం చేయాలో అర్థం కాలేదు. అందుకే ఫోన్‌లో రికార్డ్ చేస్తూ ఉండిపోయా. ఇలాంటి పరిస్థితి ఏ మహిళకు ఎదురు కాకూడదని కోరుకుంటున్నాను. అయితే సదరు వ్యక్తి క్షమాపణలు చెప్పాడు. ఇక ఎవరితోనూ ఇలా ప్రవర్తించను అని చెప్పాడు. కానీ చివర్లో వెళ్లేటప్పుడు అసభ్య సజ్ఞతో నా వైపు వేలు చూపించాడు. అది నాకు మరింత అసౌకర్యంగా అనిపించింది' అని మహిళ తెలిపింది. ఇక సదరు మహిళ గమ్యస్థానం రావడంతో దిగేసింది. ఆ సమయంలోనూ ఆమె ఇబ్బందిని గమనించిన ఓ వ్యక్తి వాళ్ల దగ్గరకు వచ్చి ఏం జరిగిందని ఆరా తీశాడు. జరిగిందంతా చెప్పడంతో ఆ వ్యక్తి ఆ డ్రైవర్ ను నిలదీశాడు. దీంతో తప్పైపోయిందంటూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అయితే కాస్త దూరం వెళ్లాక యువతిని చూస్తూ చేతులతో అసభ్య సంజ్ఞలు చేశాడు. దీంతో ఆమె భరించలేకపోయింది. ఇదే విషయాన్ని తాను పోస్టు చేసిన ఇన్ స్టా గ్రామ్ వీడియోలో తెలిపింది. సదర మహిళ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాను సిటీకి కొత్త అని, అందుకే ఆ రైడ్‌ను మధ్యలో ఆపలేకపోయానని, ఇలాంటి ఘటనలు కొత్త కాకపోయినా తనకు ఎదురైన అనుభవం ఇతర మహిళకు ఎదురు కాకూడదని, ఇలాంటి ప్రయాణాల్లో ఒంటరి మహిళలు భద్రంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇన్ స్టా పోస్ట్(%×అర్ఘుస్త్రతీఖువ జూశీర్%) లో బాధితురాలు పేర్కొంది. నిందితుడి కోసం గాలింపు జరుపుతున్నట్లు విల్సన్ గార్డెన్ ప్రాంత పోలీసులు చెబుతున్నారు. మరోవైపు ఈ ఘటనపై ర్యాపిడో(%=ఖుజూఅఎశీ%) సంస్థ స్పందించాల్సి ఉంది. ఈ ఘటన గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## బీఆర్ఎస్ గెలిస్తే
# మళ్లీ అరాచకమే..

- అభివృద్ధి కోసం కాంగ్రెసను గెలిపించాలి
- జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలి
- గత ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గాన్ని వేధించిన ఘటనలు మరిచిపోలేదు
- టీడీపీ శ్రేణులు ఆత్మగౌరవంతో ఓటేయాలి
- ప్రచారంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**బంజారాహిల్స్/వెంగళరావునగర్, నవంబరు 8:** అవినీతి, అరాచకాలను తట్టుకోలేకనే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎసకు ప్రజలు బుద్ధి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే మళ్లీ అరాచకం పెచ్చరిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రశాంతమైన హైదరాబాద్ కోసం బీజేపీ, బీఆర్ఎసను తరిమికొట్టాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ పరిధిలోని వెంగళరావ్‌నగర్ డివిజన్‌లో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా తుమ్మల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలో చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలని ఓటర్లను కోరారు. హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఓటమి భయంతోనే సామాజిక మాధ్యమాల్లో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేయాలంటూ కమ్మ సంఘాలకు తాను చెప్పినట్లుగా ఫేక్ ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కమ్మ సామాజికవర్గానికి ఎవరేంటో తెలుసని, గత ప్రభుత్వ హయాంలో వేధించిన ఘటనలు మరిచిపోలేదన్నారు. బీఆర్ఎస్ కపట నాటకాలు ఎలా తిప్పికొట్టాలో టీడీపీ శ్రేణులకు బాగా తెలుసని, ఉప ఎన్నికలో ఆత్మగౌరవంతో ఓటేయాలని కోరారు. అపార్ట్‌మెంట్ వాసులు, విద్యావంతులు పోలింగ్ కేంద్రాలకు రావాలని, ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా తీర్పు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఎన్ని కుయుక్తులు చేసినా జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## సునీత దంపతులపై కేసు పెట్టించిన
# అధికారుల విచారణ

- కేసు నమోదు చేసిన పులివెందుల పోలీసులు
- గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం
- కర్నూలు డీఐజీకి ఓ వ్యక్తి ఫిర్యాదు కూడా
- వివేకా కుమార్తెపై కేసు పెట్టడం వెనుక ఎవరున్నారో తేల్చే పనిలో పోలీసులు
- నాడు కేసు నమోదులో ప్రమేయమున్న ఏఎస్ఐ, రిటైర్డ్ ఏఎస్పీల విచారణ
- వీరిద్దరూ వైసీపీ అధినేత జగన్‌కు సన్నిహితులే
- అప్పటి ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డి కుమారుడికి
- ఎంబీబీఎస్ సీటును ఉచితంగా ఇప్పించిన వైనం





**పులివెందుల, నవంబరు 8:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్‌పై తప్పుడు కేసు నమోదులో ప్రమేయం ఉన్న అప్పటి పోలీసు అధికారులను పులివెందుల పోలీసులు విచారించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతోపాటు కుళ్లాయప్ప అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పులివెందుల పోలీసులు తాజాగా కేసు కట్టారు. దీంతో త్వరలోనే సదరు అధికారులను విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా.. పులివెందులకే చెందిన కుళ్లాయప్ప.. గత నెల 22నే సునీత దంపతులు సహా రామ్‌సింగ్‌పై తప్పుడు కేసు పెట్టిన వారిని విచారించాలని కోరుతూ.. కర్నూలు రేంజ్ డీఐజీకి ఫిర్యాదు చేశారు. దీంతో అప్పట్లోనే కర్నూలు పోలీసులు 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి.. అనంతరం దీనిని పులివెందులకు బదిలీ చేశారు.

**ఏం జరిగింది?**

వైఎస్ వివేకానందరెడ్డి పులివెందులలోని తన ఇంట్లో 2019, మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు. దీనిపై మొదట సిట్ దర్యాప్తు చేపట్టింది. అనంతరం దర్యాపు సరిగా లేదంటూ వివేకా కుమార్తె సునీత కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సీబీఐ విచారణకు ఆదేశించింది. దీంతో సీబీఐ అ??ధికారులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో వివేకా పీఏ కృష్ణారెడ్డిని విచారించారు. అయితే, తనను సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్ తనను తప్పుడు సాక్ష్యం చెప్పాలని బెదిరిస్తున్నారంటూ వివేకా పీఏ కృష్ణారెడ్డి పోలీసులకు రివర్స్ ఫిర్యాదు చేశారు. దీంతో 2023, డిసెంబరు 24న పులివెందుల పట్టణ పోలీసులు ఆ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై సునీత కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం తీవ్రంగా పరిగణించి కేసును క్వాష్ చేసింది. ఇదిలావుంటే, సునీత దంపతులు సహా రామ్‌సింగ్‌పై కేసు పెట్టడానికి వెనుక అసలు ఏం జరిగింది?. తెరవెనుక ఎవరున్నారు?. అనే విషయాలను తేల్చాలని కోరుతూ.. ప్రభుత్వం గతంలోనే పులివెందుల డీఎస్పీని ఆదేశించింది. మరోవైపు పులివెందులకు చెందిన కుళాయప్ప అనే వ్యక్తి కూడా గత నెల 22న కర్నూలు రేంజ్ డీఐజీకి ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఈ ముగ్గురిపై కేసు నమోదు చేయడంలో ప్రమేయం ఉందని ఏఎస్పీ, ప్రస్తుతం రిటైరైన రాజేశ్వర్‌రెడ్డి, అదేవిధంగా ప్రస్తుత రాజుపాళెం ఏఎసఐ రామకృష్ణారెడ్డిపై అనుమానం వ్యక్తం చేశారు. దీంతో వారిని పులివెందుల పోలీసులు విచారించనున్నారు.

**నాడు కేసు వెనుక ఆ ఇద్దరి హస్తం**

కుళాయప్ప ఫిర్యాదులో పేర్కొన్న మేరకు.. "సునీత, రాజశేఖర్‌రెడ్డి, ఎస్పీ రామ్‌సింగ్‌పై కేసు నమోదు చేయడం వెనుక అప్పట్లో నెల్లూరులో ఏఎస్పీగా పనిచేసిన రాజేశ్వర్‌రెడ్డి, అప్పట్లో సింహాద్రిపురం మండలంలో ఏఎస్ఐగా పనిచేసిన రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉంది. రామకృష్ణారెడ్డి పులివెందుల చుట్టుపక్కల మండలాల్లోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తూ పులివెందులలో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో వివేకా హత్య జరిగిన రోజు రక్తపు మరకలు తుడిచే విషయంలో కూడా ఈయన ప్రమేయం ఉంది. అనంతరం వివేకా పీఏ వెంకటకృష్ణారెడ్డి ఇంట్లో.. ఆయనతో రాజేశ్వర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. వివేకా ఘటనపై ఫిర్యాదు ఎలా చేయాలో?. ఎవరిమీద చేయాలో? వీరిద్దరూ చెప్పారు. ఆ ప్రకారం అప్పట్లో వివేకా పీఏ పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి రాజుపాళెంలో పనిచేస్తుండగా రాజేశ్వర్‌రెడ్డి రిటైర్ అయ్యారు. ఈ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలి." అని కుళాయప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు.

**సంబంధం లేకున్నా 'ముఖ్య నేత' కోసం**

ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, అప్పటి ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డి పులివెందులలోని వైసీపీ ముఖ్య నేతలకు సన్నిహితులని సమాచారం. ఈ కారణంగానే వివేకా హత్య జరిగిన రోజున తనకు సంబంధం లేకపోయినా రామకృష్ణారెడ్డి వివేకా ఇంటికి వెళ్లారని, రక్తపు మరకలు తుడిచేందుకు సాయం చేశారని సమాచారం. రాజేశ్వర్‌రెడ్డి కుమారుడికి నాటి వైసీపీ పెద్దలు ఎంబీబీఎస్ సీటు ఉచితంగా ఇప్పించారని తెలిసింది. రామకృష్ణారెడ్డి బావమరిదికి రాజేశ్వర్‌రెడ్డి కుమార్తెను ఇచ్చి పెళ్లిచేశారు. దీంతో వీరిద్దరి మధ్య బంధుత్వం ఏర్పడింది.

# జూబ్లీ తీర్పుతో రాష్ట్రంలో కొత్త తుపాను!

- 4 లక్షల మంది ఓట్లతో 4 కోట్ల మందికి మేలు
- మీరు వేసే ఓట్లతో కాంగ్రెస్ దిమ్మ తిరగాలి
- ఎగురుతున్న వాళ్లందరి తోకలు కత్తిరిస్తాం
- ఆకు రౌడీలను రేవంత్ కూడా కాపాడలేడు
- ఎర్రగడ్డ రోడ్‌షోలో కేటీఆర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్ సిటీ/ఎర్రగడ్డ, నవంబరు 8:** జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలతో తెలంగాణలో కొత్త తుపాను రాబోతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. "ఈ ఎన్నికల్లో కాంగ్రెసకు గట్టిగా బుద్ధి చెప్పాలి. మీరు వేసే ఓట్లతో కాంగ్రెస్ నేతల దిమ్మ తిరగాలి" అని జూబ్లీహిల్స్ ఓట్లరకు పిలుపునిచ్చారు. నాలుగు లక్షల మంది జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో నాలుగు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు మేలు జరగబోతోందని వ్యాఖ్యానించారు. మరో 500 రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, ఇప్పుడు ఎవరెవరు ఎగురుతున్నారో వారందరి తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి ఎర్రగడ్డలో నిర్వహించిన రోడ్ షోల్ కేటీఆర్ మాట్లాడారు. "దార్లో యూసుఫగూడ జంక్షన్‌లో కారు ఆగితే పక్కన నిలబడిన ఆటో డ్రైవర్ మహమూద్‌తో మాట్లాడా. మహమూద్ భాయ్ ఎట్లుంది కాంగ్రెస్ పాలన? అంటే.. రెండేళ్ల నుంచి మొత్తం నాశనమైందని చెప్పాడు. కేసీఆర్ ఉన్నప్పుడు రోజుకు రెండు వేలు సంపాదించేవాడు. అందులో వెయ్యి మిగిలేవి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజుకు వెయ్యి వస్తే ఆటో కిరాయి, ఇంటికి, పిల్లల ఫీజులకు కూడా సరిపోవడం లేదని చెప్పాడు" అన్నారు. ఒక్కసారి తప్పు చేస్తే ఐదేళ్లు అనుభవించాల్సిదేనని చెప్పానని, ఇప్పుడేమైనా చేయొచ్చా? అని అడిగాడని, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెసను ఓడించి ఆ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పడమే సరైన పరిష్కారమని సూచించానని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ లీడర్ షరీఫను బలవంతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ కండువా కప్పారని, టాస్క్ ఫోర్స్ పోలీసులను అడ్డం పెట్టుకుని నేతలపై దౌర్జన్యం చేస్తూ తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నేతలకు సిగ్గుండాలని మండిపడ్డారు. హిట్లర్ వంటి నియంతేపతనమయ్యాడు, రేవంత్ ఎంత? అని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ ప్రజలను ఎలా చూసుకున్నారో, ఎలాంటి మంచి పనులు చేశారో అందరికీ తెలుసన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల సంఖ్యలో ఐటీ ఉద్యోగాలు పెరిగాయని, ప్రముఖ ఐటీ సంస్థలు హైదరాబాద్‌కు వచ్చాయని చెప్పారు. హెూటళ్లు, చిరు వ్యాపారాలు బాగా నడిచాయని, రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ నాశనయ్యాయని అన్నారు. కాంగ్రెస్ 420 అబద్ధపు హామీలు ఇచ్చిందని, ఒక్కటి కూడా అమలు కాలేదని చెప్పారు. రేవంత్ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిండు? ఒక్కరినైనా చేశాడా? అని ప్రశ్నించారు. పేదలు కష్టపడి కొనుక్కున్న ప్లాట్ల ధరలు కూడా పడిపోయాయని వ్యాఖ్యానించారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో వేల ఇండ్లను నేలమట్టం చేశారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువులో ఇల్లు కడితే హైడ్రా ఆయన జోలికి వెళ్లదని, మంత్రులు పొంగులేటి, వివేక్, పట్నం మహేందర్‌రెడ్డి ఇళ్లు చెరువులో కడితే వారిని ఏమనరని, పేదల ఇళ్లను మాత్రం కూలగొడతారని మండిపడ్డారు. 800 మంది రైతులు, 109 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కేసీఆర్ పథకాలను రేవంత్ ఆపేశాడని, పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలివరకు అందరినీ మోసం చేశాడని మండిపడ్డారు. కాంగ్రెస్ అరాచకాలకు భయపడుతున్న ప్రజలు కేసీఆర్ రావాలి అని అడుగుతున్నారని కేటీఆర్ చెప్పారు. కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నిక అని వ్యాఖ్యానించారు. కత్తి కాంగ్రెసకు ఇచ్చి బీఆర్ఎసను యుద్ధం చేయమంటే కష్టమని, కత్తి మాకు ఇస్తే కాంగ్రెసతో పోరాడుతామని, మీ ఇళ్లపైకి బుల్డోజర్ వస్తే అడ్డంగా పడుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5 వేలు, రూ.6 వేలు ఇస్తున్నారని, యూసుఫగూడలో ఏకంగా రూ.8 వేలు కూడా ఇస్తున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు డబ్బులు ఇస్తే తీసుకుని బీఆర్ఎసకు ఓటేయాలని కోరారు. ఇప్పుడు నకరాలు చేసే ఆకు రౌడీలను ఒక్కొక్కరి సంగతి తేలుస్తామని, ఎవడు తోక జాడించినా కత్తిరిస్తామని చెప్పారు. ఇప్పుడు ఎవరెవరు ఎగిరిపడుతున్నారో వారిని రేవంత్‌రెడ్డి కూడా రక్షించలేరని హెచ్చరించారు. సర్వేలన్నీ కాంగ్రెస్ ఓడిపోతోందని చెప్పగానే అజారుద్దీన్‌ను మంత్రిని చేశారని, జూబ్లీహిల్స్‌లో ఓడిస్తే అధికారాన్ని కాపాడుకొనేందుకు రేవంత్‌రెడ్డి హామీలన్నీ అమలు చేస్తాడని అన్నారు.

# భగ్న ప్రేమతో జీవితాన్ని గడిపిన గాయని సులక్షణా పండిట్ ఇక లేరు



ప్రసిద్ధ గాయని, నటి సులక్షణా పండిట్ (70) గుండెపోటుతో గురువారం రాత్రి ముంబయిలో కన్నుమూశారు. ఎన్నో అమరగానాలకు స్వరం అందించిన ఈ లెజెండరీ సింగర్ తన గాత్రంతో కోట్లాది మంది హృదయాలను తాకింది. అయితే ఆమె జీవితం సంగీతంలా మధురంగా మొదలై, చివరికి ఒక భగ్న ప్రేమతో ఒంటరితనంలో ముగిసింది. 1954లో ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్‌లో సంగీత కుటుంబంలో జన్మించిన సులక్షణా, హిందుస్థానీ శాస్త్రీయ గాయకుడు పండిట్ జస్రాజ్ మేనకోడలు. బాలీవుడ్‌లో ప్రసిద్ధ సంగీత దర్శకులు జతిన్%–%లలిత్ల సోదరి కూడా ఆమె. చిన్న వయసులోనే గానం ప్రారంభించిన సులక్షణా, 13 ఏళ్లకే లతా మంగేష్కర్‌తో కలిసి పాడిన 'తక్దీర్' పాటతో గుర్తింపు తెచ్చుకున్నారు తరువాత 'సంకల్ప్' సినిమాలోని పాటకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు గెలుచుకున్నారు. హిందీతో పాటు ఆరు భాషల్లో వందల పాటలు పాడి అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. మహమ్మద్ రఫీ, కిశోర్ కుమార్‌లతో కలిసి పాడిన పాటలు ఇప్పటికీ సంగీతాభిమానులను అలరిస్తుంటాయి. లండన్‌లోని రాయల్ ఆల్బర్ట్ హాల్ వేదికపైన కూడా ఆమె గానం ప్రతిధ్వనించింది. అయితే గాయనిగా విజయపథంలో ఉన్న సులక్షణా, 1975లో 'ఉల్‌ఝన్' చిత్రంలో నటించిన సంజీవ్ కుమార్‌ని మనసారా ప్రేమించారు. కానీ ఆమె ప్రేమకు ప్రతిస్పందన రాలేదు. సంజీవ్ మనసు అప్పటికే 'డ్రీమ్ గర్ల్' హేమమాలినిపైనే ఉండేది. తన ప్రేమ ఎప్పటికీ నెరవేరదని తెలుసుకున్నా సులక్షణా జీవితాంతం అతడినే ఆరాధిస్తూ గడిపారు. 1985 నవంబర్ 6న సంజీవ్ కుమార్ మరణించడంతో ఆమె ప్రపంచం ఒక్కసారిగా కూలిపోయింది. అప్పటి నుంచి ఆమె బహిరంగ జీవితానికి దూరమై, స్వీయ నిర్బంధంలో జీవించారు. చేతిలో ఎన్నో అవకాశాలు ఉన్నా కెరీర్‌ని వదిలేసి, ఒక గదిలోనే జీవితాన్ని గడిపారు. చివరికి నవంబర్ 6న, సంజీవ్ కుమార్ మరణించిన తేదీ నాడు, సులక్షణా పండిట్ కూడా కన్నుమూశారు. ఈ యాదృచ్ఛికం అభిమానులను కదిలిస్తోంది. సంగీతం, ప్రేమ, త్యాగం కలిసిన ఈ గాయని జీవితం ఒక సినిమా కథలా మధురంగానూ, విషాదంగానూ నిలిచిపోయింది.

# ఎంపీ రవి కిషన్‌కు మళ్లీ ప్రాణహాని బెదిరింపు ..

## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో షాకింగ్ మెసేజ్!

బీజేపీ ఎంపీ, సినీ నటుడు, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న రవి కిషన్‌కి మరోసారి ప్రాణహాని బెదిరింపులు వచ్చాయి. ఈసారి ఆ బెదిరింపు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో వచ్చినట్లు సమాచారం. ఈ మెసేజ్ రవి కిషన్‌కు పూజలు నిర్వహించే జ్యోతిష్కుడు ప్రవీణ్ శాస్త్రి మొబైల్‌ఫోన్‌కు రావడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ విహార్ విస్తర్ కాలనీలో నివసిస్తున్నారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం నవంబర్ 4న తనకు 7904161800 నంబర్ నుండి ఫోన్ వచ్చింది. ఆ వ్యక్తి మాట్లాడుతూ "ఈసారి మోదీ, యోగి ఇద్దరూ గెలవరు" అని, తనను చంపుతానని, ఎంపీ రవి కిషన్‌ను కూడా చూసుకుంటానని బెదిరించాడు అని చెప్పుకొచ్చాడు. తర్వాత వాట్సాప్‌లో వచ్చిన మెసేజలో రవి కిషన్ మరియు బీజేపీ ఎమ్మెల్యే ప్రదీప్ శుక్లా ఫోటోలపై మార్క్ వేసి ఉందని ప్రవీణ్ తెలిపారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆ నంబర్ ప్రొఫైల్ పిక్‌లో లారెన్స్ బిష్ణోయ్ ఫోటో ఉందని చెప్పారు. ప్రవీణ్ శాస్త్రి, రవి కిషన్ ఇంట్లో తరచుగా పూజలు నిర్వహించే వ్యక్తి. ఆయన తెలిపిన ప్రకారం, గతంలో కూడా రవి కిషన్‌కు ఇలాంటి బెదిరింపులు వచ్చాయని, ఆ కేసులో ఒకరిని గోరఖ్‌పూర్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారని తెలిపారు. ఈ బెదిరింపు తర్వాత ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్లో



ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ టీమ్ కూడా బెదిరింపు నంబర్ మూలాలను వెతికే పనిలో పడింది. ప్రవీణ్ శాస్త్రి మాట్లాడుతూ, "రవి కిషన్ నిరంతరం ప్రజల్లో ఉంటున్నారు. ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన భద్రతను పెంచాలని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు మళ్లీ తెరపైకి రావడంతో ఉత్తరప్రదేశ్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. రవి కిషన్ భద్రతా ఏర్పాట్లు మరింత బలోపేతం చేయనున్నారు. కాగా, కొద్ది రోజుల క్రితం కూడా తనకు బెదిరింపు కాల్స్ రావడంతో సోషల్ మీడియా వేదికగా స్పందించాడు రవి కిషన్. నేను ఈ బెదిరింపులకు భయపడను. వాటికి తలవంచనని స్పష్టంగా చెబుతున్నాను. ప్రజా సేవ, జాతీయవాదం, ధర్మ మార్గంలో నడవడం నాకు రాజకీయ వ్యూహం కాదు.. ఇది జీవిత సంకల్పం. నేను ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చినా, ప్రతి పరిస్థితిలోనూ ఈ మార్గంలో స్థిరంగా ఉంటాను అని పేర్కొన్నారు.

# రాజ్ కౌగిలీలో బంధీ అయిన సమంత..

## తమ రిలేషన్ గురించి క్లారిటీ ఇచ్చినట్టేనా?





స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రస్తుతం సినిమాల కంటే సోషల్ మీడియాలో ఎక్కువగా హైలైట్ అవుతోంది. తెలుగులో కొత్త సినిమాలు చేయకపోయినా, సమంత ఏదో ఒక కారణంతో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూనే ఉంది. తాజాగా ఆమె రెండో పెళ్లి గురించి వస్తున్న వార్తలు మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి. బాలీవుడ్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం, సమంత ప్రస్తుతం నిర్మాత రాజ్ నిడిమోరు ఫేమ్)తో డేటింగ్ చేస్తుందట. ఇద్దరూ ఒకే ఇంట్లో ఉంటున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై అధికారిక నిర్ధారణ ఏదీ లేకపోయినా, ఇద్దరి మధ్య బంధం ఉందనే సంకేతాలు సామ్ స్వయంగా ఇస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవలి కాలంలో సమంత ఎక్కడ ఉంటే, రాజ్ అక్కడే కనిపిస్తున్నాడు.

ఈవెంట్లు, పబ్లిక్ ఫంక్షన్లు, వెకేషన్లు ఇలా ప్రతీ సందర్భంలోనూ వీరిద్దరూ కలిసే దర్శనమిస్తున్నారు. ఇటీవల సమంత తన కొత్త పెర్ఫ్యూమ్ బ్రాండ్ 'సీక్రెట్ అల్కమిస్ట్' ప్రారంభ వేడుకలో పాల్గొంది. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో బడా వ్యాపారవేత్తలు, సినీ సెలబ్రిటీలు హాజరయ్యారు. ఈ ఈవెంట్ ఫోటోల్లో ప్రత్యేకంగా ఆకట్టుకున్నది సమంత–రాజ్ కౌగిలి ఫోటో. చేతిలో విస్కీ గ్లాస్ పట్టుకుని, సామ్ నడుముపై చెయ్యి వేసి రాజ్ కౌగిలించుకోవడంతో ఆ ఫోటో సోషల్ మీడియాలో క్షణాల్లోనే వైరల్ అయింది. అయితే ఆ ఫోటోలను షేర్ చేస్తూ సమంత ఎమోషనల్ నోట్ రాసింది. గత ఏడాదిన్నరలో నేను నా కెరీర్‌లో సాహసోపేతమైన అడుగులు వేశాను. రిస్కులు తీసుకున్నాను, నా అంతర్దృష్టిని నమ్మడం నేర్చుకున్నాను. ఈ రోజు నా చిన్న విజయాన్ని స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సెలబ్రేట్ చేసుకుంటున్నాను. అత్యంత ప్రామాణికమైన వ్యక్తులతో కలిసి పనిచేస్తున్నందుకు కృతజ్ఞురాలిని. ఇది కేవలం ప్రారంభం మాత్రమే%ొ%" అని సామ్ పేర్కొంది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, "సామ్ కొత్త లైఫ్ ప్రారంభించబోతుందా?", "రాజ్‌తో రిలేషన్ కన్ఫర్మ్ అయ్యిందా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి సమంత, రాజ్ నిడిమోరు జంటపై నిలిచింది. ఇద్దరూ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కనున్నారని నెట్టింట వార్తలు తెగ హల్చల్ చేస్తున్నాయి.


# బిగ్ బాస్ తెలుగు 9లో విపరీతమైన ట్విస్టులు

## రీతూకి పవన్ దూరం, తనూజ-దివ్య మధ్య ఘర్షణ



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ఆసక్తికర దశలోకి చేరుకుంది. ఇప్పటికే 61 రోజులు పూర్తి కాగా, ఫైనల్‌కి కేవలం ఆరు వారాల మాత్రమే సమయం మిగిలి ఉంది. ప్రస్తుతం తొమ్మిదో వారం రన్ అవుతుండగా, ఈ రియాలిటీ షోలో కంటెస్టెంట్ల మధ్య బంధాలు మారిపోతున్నాయి. సేఫ్ గేమ్ నుంచి బయటపడే ప్రయత్నాలు గట్టిగా సాగుతున్నాయి. ప్రతి రోజు కొత్త టర్న్ తీసుకుంటున్న షోలో శుక్రవారం ఎపిసోడ్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. డీమాన్ పవన్, రీతూ చౌదరి మధ్య దూరం పెరిగింది. వీరు ఇద్దరూ మాట్లాడుకోకవోవడంతో హౌస్‌లో కొత్త టాపిక్ మొదలైంది. రాము రాథోడ్, ఇమ్మాన్యుయెల్ వీరిపై సరదా సెటైర్లు పేలుస్తూ నవ్వులు పూయించారు. సాధారణంగా సైలెంట్‌గా ఉండే రాము కూడా ఈసారి పంచ్‌లతో ఎంటర్‌టైన్ చేశాడు. 'ఒంటరైన పక్షి' అంటూ పవన్‌పై వేసిన పంచ్ ఎపిసోడ్ హైలైట్‌గా నిలిచింది. రీతూ కూడా ఈ సరదా మూమెంట్‌లో భాగమవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. బిగ్ బాస్ పదవ వారానికి కెప్టెన్సీ టాస్క్ ప్రకటించాడు. కంటెస్టెంట్లు రెండు ట్రైన్లలో ఎక్కి డ్రైవర్ సీట్ దక్కించుకునే పోటీ ప్రారంభమైంది. మొదట సీట్ దక్కించుకున్న రాము రాథోడ్ భరణిని తొలగించగా, తర్వాత శ్రీనివాస సాయి దివ్యను, నిఖిల్ సుమన్ శెట్టిని ఎలిమినేట్ చేశారు. చివరగా సీట్ దక్కించుకున్న దివ్య తనూజను టాస్క్ నుంచి తొలగించింది. దీంతో తనూజ ఆగ్రహంతో దివ్యపై విరుచుకుపడింది. "భరణి కారణంగానే నన్ను తొలగించావు, పర్సనల్ కక్షతో అలా చేసావు" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె ఏడుస్తూ రూమ్‌లోకి వెళ్లిపోవడంతో హౌస్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భరణి, రీతూ, ఇతర కంటెస్టెంట్లు ఆమెను ఓదార్చే ప్రయత్నం చేశారు. కెప్టెన్సీ టాస్క్ చివర్లో రీతూ చౌదరి, ఇమ్మాన్యుయెల్ మధ్య కౌంట్ టాస్క్ జరిగింది. చివరికి ఇమ్మాన్యుయెల్ విజేతగా నిలిచి రెండోసారి కెప్టెన్ హోదా దక్కించుకున్నాడు. డీమాన్ పవన్ తర్వాత ఈ సీజన్‌లో రెండుసార్లు కెప్టెన్ అయిన కంటెస్టెంట్‌గా ఇమ్మాన్యుయెల్ రికార్డ్ సృష్టించాడు. ఎపిసోడ్ చివర్లో తనూజ, దివ్యల మధ్య భరణి సాండ్‌విచ్ అవుతున్నాడంటూ సంజనా వేసిన జోక్ బాగా వైరల్ అయింది. తరువాత సంజనా, తనూజ, సుమన్ శెట్టి కలిసి చిన్న స్కిట్ ప్రదర్శించారు. సుమన్ పెళ్లికొడుకుగా, ఇద్దరు అమ్మాయిలు అతని కోసం గొడవపడే సన్నివేశం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. "ఎన్ని జన్మలైనా నువ్వే నా మొగుడు" అంటూ సంజనా చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో హైలైట్ అయ్యింది. మొత్తంగా, బిగ్ బాస్ తెలుగు 9 తొమ్మిదో వారం ఎపిసోడ్‌లో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్, డ్రామా అన్నీ పుష్కలంగా కనిపించాయి. రాబోయే వారాల్లో ఈ రియాలిటీ షో మరిన్ని ట్విస్టులతో సాగే అవకాశం ఉంది.

# భావోద్వేగాల ప్రయాణం



"ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాకు అంతటా మంచి స్పందన లభిస్తున్నది. స్త్రీపురుష సంబంధాల్లోని సంఘర్షణను ఈ చిత్రం ద్వారా తెలియజెప్పాం. మహిళలు పడే ఆవేదనను ఆవిష్కరించే ప్రయత్నం చేశారు దర్శకుడు' అని అన్నారు అగ్ర నిర్మాత అల్లు అరవింద్. గీతా ఆర్ట్స్ పతాకంపై ఆయన సమర్పణలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. రష్మిక మందన్న, దీక్షిత్‌శెట్టి ప్రధాన పాత్రల్లో రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూశాక తమలో ధైర్యం పెరిగిందని చాలా మంది అమ్మాయిలు మెసేజ్‌లు పెడుతున్నారు.

ఇవన్నీ చూస్తుంటే దర్శకుడిగా నేను మరో సినిమా చేయకున్నా ఫర్వాలేదు అనేంత సంతృప్తి కలిగింది.' అని చెప్పారు. ఈ సినిమా చూసిన చాలామంది భావోద్వేగంతో కన్నీళ్లను ఆపుకోలేకపోతున్నారని, ప్రతి ఒక్కరూ ఎమోషనల్ అవుతున్నారని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి పేర్కొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# ఏజెన్సీలో అన్నదమ్ముల వలే నివసిస్తున్న గిరిజన,దళితుల మధ్య గొడవలు సృష్టించొద్దు.

## -ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పేరయ్య



.బయ్యారం,తోవ్వ,నవంబర్ 8.

బయ్యారం మండల కేంద్రంలోని కోదండరాం ఫంక్షన్ హాలులో మండల లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పేరయ్య మాట్లాడుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అంటూ,మండలంలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన అక్షయ్ రవి రాథోడ్ అనే వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బెదిరింపులు,బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ,చేసిన ఆరోపణలలో నిజం లేదని వారి ఆరోపణలను మండల లంబాడి జేఏసీ తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో పాల్గొన్న దళిత నాయకులకు ఎమ్మార్పీఎస్ కు ఎటువంటి సంబంధం లేదని,ఏజెన్సీలో అన్నదమ్ముల వలె కలిసిమెలిసి జీవిస్తున్న గిరిజనుల,దళితుల మధ్య ఇటువంటి ప్రెస్ మీట్ లు పెట్టి గొడవలు సృష్టించడం సరైన పద్ధతి కాదని అన్నారు.మండల యంత్రాంగం అంటే అందులో అన్ని కులాలకు చెందిన అధికారులు,ఉద్యోగస్తులు పనిచేస్తారని వారి తప్పిదాలు ఏమైనా ఉంటే ప్రశ్నించడంలో తప్పు లేదని దానికి కుల రంగు పూయడం సరికాదని వారన్నారు. సేవాలాల్ సేన జిల్లా నాయకులు భూక్య రవి మాట్లాడుతూ విమర్శలు హుందాగా ఉండాలని ఏ జాతి బిడ్డలను కించపరిచే విధంగా మాట్లాడకూడదని మాతోనే మా జాతి బిడ్డను రోడ్డుమీద తన్నిస్తామని మాట్లాడినటువంటి మాటలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని లంబాడి జేఏసీ తరపున డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి జాతి,కుల,మతాలను రెచ్చగొట్టే ప్రెస్ మీట్ లు పెడితే లంబాడి సమాజమంతా తిరగబడే రోజు వస్తుందని వారుహెచ్చరించారు.అనంతరం లంబాడి జేఏసీ నాయకులు బానోతు మురళి కృష్ణ మాట్లాడుతూ మా జాతి బిడ్డలను ఉద్దేశపూర్వకంగా నిరాధారంగా తిడుతూ ఇష్టానుసారంగా కులం పేరు చెప్పుకొని ప్రెస్ మీట్ లు పెడితే ఊరుకోబోమని అలాగే రాథోడ్ భాయ్ అనే వ్యక్తిది ప్రశ్నించే తత్వమని ఆయనకు మా జాతి బిడ్డలని కానీ వేరే మతం అని కానీ ఏ బేధాలు ఉండవని సమస్యలపైనే ఆయన పని చేస్తాడని సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ యంత్రాంగాన్ని,పాలకులను ప్రశ్నిస్తాడని ఆయన వల్ల లంబాడ బిడ్డలకే కాకుండా వేరే కులాల వారికి మంచి జరుతుందని అన్నారు. నిజంగా రాథోడ్ భాయ్ అనేవ్యక్తి కాంట్రాక్టర్లను బెదిరించినట్టుగాని, అధికారులను బ్లాక్ మెయిల్ చేసినట్టుగానీ ఆధారాలు ఉంటె తెలియచేయాలి కానీ ఇలాంటి ప్రెస్ మీట్ లు పెట్టడాన్ని ఖండించారు.ఈ కార్యక్రమంలో జరుపుల శ్రీను,బానోతు లక్ష్మణ్, బాదావత్ నరేష్, అజ్మీర సునీల్, అజ్మీర దేవుజీ,బానోతు సతీష్, ఇస్లావత్ వీరన్న,భారతి బాయి, మహేష్,అజయ్,రాజశేఖర్,రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం పరిణామల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

## సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య




యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వబీ ప్రతినిధి నవంబర్ 8

కార్మిక వర్గం సంఘాటీతంగా తిరగబడితే ఎంతటి నియంతలైన గద్దె దిగాల్సిందేనని ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామలను చుస్తే అర్థం అవుతుందని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో సీఐటీయు జిల్లా నాలుగో మహాసభలు ఉత్సహపూరితంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 300మంది 17 మండలాల నుండి వివిధ రంగాల నుండి



కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. పారంభసూచికంగా అరుణపాతాకాన్ని జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ఆవిష్కరించాగా నాయకత్వం, ప్రతినిధులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్. వీరయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని ఆయుధం సంపత్తితో శాసిస్తున్న అమెరికా లో న్యూయర్క్ నగరంలో కార్మికుల పక్షపాతి, జోహ్రాన్ మాందనీ విజయం, ఇటీవల శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో దిస నాయకే విజయం పెట్టుబడి దారులకు చెంపపెట్టు అని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని దేశాన్ని ఆదాని-అంబానిలకు తాకట్టు పెట్టిందని అన్నారు.న్యూయార్క్, శ్రీలంక స్ఫూర్తితో కార్మిక వర్గం మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలను అన్నారు. అదే విదంగా సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన పనిగంటల పని విధానాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచ్చేస్తుందని బీజేపీ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల విషయంలో తేడాలేదని అన్నారు. అనంతరం జిల్లా మహాసభలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాట కార్యాచారణకు పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గొరిగే సోములు, ఎండీ. పాషా, చిలువేరు రమా కుమారి,దోనూరి నర్సిరెడ్డి,తుర్కపల్లి సురేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, సుబ్బురు సత్యనారాయణ,పైళ్ళ గణపతి రెడ్డి, మాయ కృష్ణ,నకిరేకంటి రాము, ఆడిమూలం నందిశ్వర్,స్వప్న, కోట సంధ్యా రాణి, బందెల బిక్షం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి బయ్యారం మండల నూతన కమిటి ఎన్నిక.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 8.

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో కోదండరామ ఫంక్షన్ హాలులో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు బైగల్ల సహదేవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా వివెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా వివెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల వెంకన్న గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సుప్రీంకోర్టు సిజె గవాయి పై జరిగిన దాడినీ ఖండిస్తూ ఈనెల 17 న చలో ఢిల్లీ కి పిలుపునివ్వడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తీసుకున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ తరుపున చలో ఢిల్లీకి తరలిరావాలన్నారు.జిల్లాలో అన్ని మండలాల్లో నూతన కమిటీలను వేస్తున్నామన్నారు,అదే క్రమంలో బయ్యారం మండల కమిటీ నీ కూడా ఎన్నిక జరిగింది.వివెచ్ పిఎస్ బయ్యారం మండల అధ్యక్షులుగా చామకూర రాంబాబు,ఉపాధ్యక్షులు గా వర్రె లింగస్వామి, ప్రధాన కార్యదర్శి గా ధారవత్ వినోద్ కుమార్,అధికార ప్రతినిధి గా బానోతు గోపాల్, కార్యదర్శి గా పొడుగు మాధవి, కోశాధికారి గా ఎస్కే. సైదాబి,కార్యవర్గ సభ్యురాలుగా గంగరబోయిన కళ్యాణి,లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ,ఎంఎస్పి జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి మాదిగ,ఎంఆర్పిఎస్ మండల కన్వీనర్ మంచాల నాగరాజు,వివెచ్ పిఎస్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కాలేరు జ్యోతి,జిల్లా కోశాధికారి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సంగపొంగు శ్రీను,విహెచ్పిఎస్ జిల్లా నాయకులు బొమ్మెర సంపత్, చేగోని సుధాకర్, నూనావత్ రాములు నాయక్,చామకూరి భారతి,సైదులు, బాలు,చిత్తూరి వీరస్వామి,జీ. దేవదాసు,సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక.

## అధ్యక్షులుగా జాటోత్ రాజేందర్ నాయక్.





ఖానాపురం ,నవంబర్ 08, తొవ్వ న్యూస్:

ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా జాటోత్ రాజేందర్ నాయక్,ఉప అధ్యక్షులు జాటోత్ భద్రు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జాటోత్ యాకూబ్ నాయక్,జాటోత్ వాసురాం నాయక్,కో కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్,అజ్మేరా శీను నాయక్ జాటోత్ రాజ్ కుమార్ నాయక్,అంగోత్ అశోక్ నాయక్,జాటో త్ జోహార్ లాల్ నాయక్,జాటోత్ ఎల్లయ్య నాయక్,జాటోత్ రాజు నాయక్,అజ్మీర రాజు నాయక్,నరసింహ నాయక్,రాజు నాయక్, జాటోత్ గోవిందు నాయక్,జాటోత్ రవీందర్ నాయక్,లావుడియా కుమార్ స్వామి నాయక్ తండా వాసులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు.

## -కాంగ్రెస్ నాయకులు గుంజ వీరస్వామి.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 8.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గుతండ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో ఆ భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనసారా ఆకాంక్షింస్తున్నట్లు వారు తెలిపారు.

# ఎల్ కే.అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు.

## -బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్..





బయ్యారం,తోవ్వ,నవంబర్ 8.

లాల్ కృష్ణ అద్వానీ భారతీయ జనతా పార్టీ కురు వృద్ధులు.కేంద్ర మాజీ మంత్రి లాల్ కృష్ణ అద్వానీ శనివారం తన 98వ పుట్టినరోజును జరుపుకుంటున్నా సందర్భంగా బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సాధికారత, మన సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందించడం కోసం ఆయన చేసిన అనేక ప్రయత్నాలకు దేశం ఆయనకు రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో,ఆరోగ్యంగా జీవించాలని ప్రార్థిస్తున్నాను.ప్రజల సాధికారత,మన సాంస్కృతిక గర్వాన్ని పెంపొందించడం కోసం ఆయన చేసిన అనేక ప్రయత్నాలకు దేశం అతనికి రుణపడి ఉంటుందన్నారు.

# వాసవి మీడియా రత్న అవార్డ్ అందుకున్న ప్రజాసాక్షి రిపోర్టర్.

## మహంకాళి.వెంకటేశ్వర్లు.



తొవ్వ ,తొర్రూరు నవంబర్ 08:

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ లోని వాసవి క్లబ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆర్య వైశ్య కలం యోధులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తొర్రూరు ప్రజాసాక్షి రిపోర్టర్ మహంకాళి వెంకటేశ్వర్లు కు వాసవి మీడియా రత్న అవార్డ్ తో పాటు సన్మాన పత్రం 1116 రూపాయల చెక్కు షీల్డ్ తో పాటు శాలువా తో సన్మానించిన వాసవి క్లబ్ బాధ్యులు మరియు రాష్ట్ర ఆర్ టి ఎ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.ప్రోగ్రాం కన్వీనర్ దోసపాటి.వెంకటేశ్వర రావు.

# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు

## యానాల దామోదర్ రెడ్డి



యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధిబీ నవంబర్ 8

వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో మత్స్యాద్రి ఫంక్షన్ హాల్ లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ - సిపిఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్నది భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. శత వసంత ఉత్సవాలు ఆవిర్భవించి కాన్పూర్లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సవ పూర్వకంగా జరుగుతున్నాయి అని అన్నారు. భూమికోసం ,భుక్తి కోసం వెట్టిచాకరు విముక్తికై నిరంకుశం నిజంను గద్దతించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలను విముక్తి, 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐదేనని అన్నారు. ఆనాటి సాయిధ పోరాటం అనేక ఉద్యమాలకు నిలవయ్యింది. అనేకమంది వీరులకు జన్మనిచ్చింది. ఆస్ఫూర్తితోనే నేటికీ తెలంగాణ అంటే పోరాట గడ్డ గా భాసిల్లుతున్నది. ఈ పోరాట ఫలితంగానే భూసంస్కరణల చట్టం గరీబ్ హటావో, బ్యాంకుల జాతీయ కరణ అనేక సంస్కరణలు చేయవలసి వచ్చింది. పోరాటాల ద్వారానే దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది. కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే లక్షలాదిమంది బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు .ఈ బహిరంగ సభను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, నాయకులు బాలగోని సత్యనారాయణ, పులి పలుకుల మల్లేశం, సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహాచారి, కోయిగూర రాముల్లు, అంబటి అంజయ్య, పోషణ బోయిన బొందయ్య, బత్తుల బిక్షపతి , భీమ గాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా జరుగుతున్న బుగ్గ జాతర ఆరుట్లలో



తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 8

శ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి అంగరంగ వైభవంగా జరుగుతున్నది గ్రామ లో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర మరో కాశిగా కొలువుతీరిన ఆ శివుడు చూడడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు వస్తున్నారు ఆ దేవిని కృపకు లోనవుతున్నారు అక్కడ స్నానం చేస్తే పాపాలు పోయి పుణ్యం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి ఇక్కడ నియమ నిబంధనలతో ఆ దేవుని కొలిస్తే మీకు ఎలాంటి ఆపద రాదు ఆ దేవుని కరుణ కటాక్షం మీ మీద ఉంటదని పురాణ కథలు చెప్తున్నాయి చూడు వచ్చిన భక్తులు కూడా నిజమే అని వ్యక్తం చేస్తున్నారు భక్తులతో ప్రజాగాళం ఇంటర్వ్యూ అలాగే ఎండోమెంట్ అధికారులతో ప్రజా గళంఇంటర్వ్యూ చేయడం జరిగింది అక్కడ పర్యవేక్షణ చేస్తున్న అధికారి లాగే సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అలాగే వైద్య అధికారులు యొక్క జాతరను వచ్చే భక్తులకు ఎలాంటి ప్రాబ్లం రాకుండా ఉంటున్నారు అలాగే పోలీస్ డిపార్ట్మెంట్ రక్షణ శాఖ ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేయడం కూడా జరిగింది ఎంత చెప్పుకున్న ఈ బుగ్గ జాతర అక్కడికి వెళ్లి చూస్తేనే తనివి తీరుతదని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపినారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వెదిరేరమణారెడ్డి వెంకటేష్ యాదయ్య ఎనుదుల సురేష్ ప్రజా గళం దామర భూపాల్ పాల్గొన్నారు

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డిజన్మదిన వేడుకలు




తొవ్వ, గార్ల నవంబర్ 08:

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్దే ధ్యేయం గా ముందుకు సాగుతున్న నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గార్ల మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి వెంకటరామయ్య, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట లాల్ కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి,స్వీట్ లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రజల కుటుంబాలలో వెలుగులు నింపిన గొప్ప నేత రేవంత్ రెడ్డి అని,ఆరు గ్యారంటీల లోభగంగా సన్న బియ్యం, ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రెండు లక్షల లోపు రుణమాఫీ చేసి రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి 500 రూపాయల బోనస్ పథకాన్ని అమలు చేస్తూ ,సేద్యం కొరకు రైతుల ఖాతాల్లో రైతుబంధును జమ చేస్తున్న గొప్ప నేత రేవంత్ రెడ్డి అని వారు కొనియాడారు, ఈ జన్మదిన వేడుకలలో గార్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పళ్ళ నరసయ్య, సొసైటీ డైరెక్టర్ ఆదేపు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దికొండ రాము, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యాకుబు పాష, బానోత్ హత్తిరాం నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, భూక్య సర్వేశ్ నాయక్,లింగాల జెన్నయ్య, గాజుల కృష్ణ, పాలేరు వెంకటేశ్వర్లు, రామ కృష్ణ, జానీ, మోహన్ నాయక్, పందుల రాకేష్, బీముడు నాయక్, కె,దుర్గారావు, మైస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ ద్వారానే పత్తి కొనుగోలు జరపాలి

## బీఎస్పీ డిమాండ్




యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 8

పభుత్వ పత్తి కొనుగోలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారానే రైతుల నుండి పత్తిని కొనుగోలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రామన్నపేట టౌన్ ప్రెసిడెంట్ నకరికంటి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులు, ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో రైతులు నష్టపోకుండా ఉండేందుకు సీసీఐ ద్వారా కొనుగోలు జరపడం అత్యవసరమని అన్నారు.దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న దళారుల దుకాణాలపై మార్కెట్ కమిటీ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనుమతి లేకుండా నడుస్తున్న ఇలాంటి దుకాణాల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అలాగే రైతులు పత్తి అమ్మకాలకు సంబంధించిన (కాపాస్ కిసాన్) యాప్స్ పూర్తి పై అవగాహన కలిగి ఉండాలని దీనిపై స్థానిక వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు

## హైదరాబాద్ నగరంలో మితిమీరుతున్న గంజాయి బ్యాచ్ ఆగడాలు

తొవ్వ : 08 నవంబర్ ఎల్బీనగర్ ప్రతినిధి:

హైదరాబాద్ నగరంలో మితిమీరుతున్న గంజాయి బ్యాచ్ ఆగడాలు ఎక్కువ అవుతున్నాయి వివరాల్లోకి వెళితే హైదరాబాద్లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట మెట్రో పిల్లర్ నెంబర్ 1629 వద్ద, గంజాయి మత్తులో పటాన్ చెరు నుండి ఏపీ వెళ్తున్న ప్రైవేట్ బస్సును ధ్వంసం చేసిన కొంతమంది యువకులు.తమ కారుకు బస్సు తగిలిందని, డ్రైవర్‌పై దాడి చేసి, బస్సును ధ్వంసం చేసిన యువకులు.మొద్దు నిద్రలో తెలంగాణ హోంశాఖ విభాగం ఉందా అని ప్రయాణికులు వాపోతున్నారు.బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.




# గార్ల నూతన ఎస్సై ను ఘనంగా సన్మానించిన బీజేపీ నాయకులు



తొవ్వ, గార్ల నవంబర్ 08:

గార్ల పోలీస్ స్టేషన్ కు నూతన బాధ్యతలు తీసుకున్న ఎస్సై సాయికుమార్ ని గార్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నక్క శివ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి వారిని శాలువాతో సన్మానించారు. వారితో పాటుగా గార్ల మండలం బిజెపి పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం కోకన్వీనర్ తోడేటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గోనె సాయికృష్ణ, మండల నాయకులు గుగులోత్ రాంబాబు, వెంగలి బుచ్చిబాబు, గుగులోత్ దేవ, జక్క సత్యనారాయణ, బూత్ కమిటీ అధ్యక్షులు దామర్ల సుభాష్ బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సారధి... కాంగ్రెస్ పార్టీ వారధి సీఎం రేవంత్ రెడ్డి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి

**రేవంత్ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు, రోగులకు పండ్లు పంపిణీ**



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 08:

సంక్షేమ పథకాల సారధి, కాంగ్రెస్ పార్టీ వారధి సీఎం రేవంత్ రెడ్డి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా విశ్రాంతి భవనంలో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉద్యోగి నకిరేకంటి ఆగయ్య కు నూతన వస్త్రాలను బహుకరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జెడ్పిటిసి స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి అయిన ఘనత రేవంత్ రెడ్డిదేఅన్నారు. 6 గ్యారంటీలను పేద ప్రజలకు అందిస్తూ, ప్రజా రంజక పాలన అందిస్తున్న ఏకైక నేత సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. గతంలో అందించని రేషన్ కార్డులు, సన్న బియ్యం, పంట నష్టపరిహారం, బోనస్, ఉచిత విద్యుత్, అందిస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ప్రజాక్షేత్రంలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య యాదవ్ ,నెల్లికుదురు పట్టణ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య. సీనియర్ నాయకులు నాయిని శ్రీపాల్ రెడ్డి. వలబోజు వెంకటేశ్వర్లు. మంద రవి. . పులి వెంకన్న., వెన్నం క్రాంతి రెడ్డి పెరుమాండ్ల జగన్ బాబు. ఆకుల కొమురయ్య. జి రవి. కృష్ణ. ఇసం పెళ్లివెంకటేష్. అనిల్. లింగ్య. వర్రే అశోక్. హెచ్చు రవి. హెచ్చు అలివేలు. ప్రశాంత్. అఫ్రోజ్. జిలకర యాలాద్రి. బాలాజీ నాయక్. కిషన్ నాయక్. మయ్య వెంకన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం TWJF

## ఘనంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF .వజ్రోత్సవాలు

తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 08:







తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF ). 75,వజ్రోత్సవాలు వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు .ఈ సందర్భంగా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం (TWJF )పనిచేస్తుందని ప్రతి జర్నలిస్ట్ కి ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అందించాలన్నారు , ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శి బోట్ల స్వామిదాస్ ఈ కార్యక్రమాన్ని ద్విగివిజయముగా చేపట్టామని , కార్యవర్గ సభ్యులు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ ఐ.డి. కార్డు, వివరాలను అందినిచాలన్నారు ఈ నెల 20.11.2025.కల్లా ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధులుగా, జాతీయ కౌన్సిల్ మెంబెర్ పల్లవుల జగన్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడికలా బాబురావు . జిల్లా ఉపాధ్యక్షులు వెల్ది రాజేందర్, కోశాధికారి సురేష్, సహాయ కార్యదర్శి రాంపెల్లి శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు రన్ న్యూస్,జిల్లా స్టాఫ్ రీపోర్టర్, నల్ల మహేష్, చంద్ర న్యూస్ విజేందర్, రిపోర్టర్స్ మోహన్, సంబన్న, నర్సింగారావు, దుర్గారావు లు పాల్గొన్నారు.

# ఓటర్లకు డబ్బులు పంపిణీ ఆరోపణలు

# సీఈఓను కలిసిన బీఆర్ఎస్ నేతలు

## ఎన్నికల్లో కాంగ్రెస్ అవకతవకలు చేస్తున్నందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 08:



రాష్ట్రంలో జరుగుతున్న ఉపఎన్నికల నేపథ్యంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ డబ్బులు పంపిణీ చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు గురువారం బీ ఆర్కే భవన్‌లోని ఎన్నికల ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కలిసి సీఈఓతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను కోరమెరుగక ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా ఓటర్లకు నగదు పంపిణీ చేస్తోందని ఆరోపించారు. ఇదే విషయంపై ఇప్పటివరకు 13 ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ చర్యలను వెంటనే అరికట్టాలని, తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు ఎన్నికల సంఘం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కలెక్టర్ ప్రవర్తనపై ఆగ్రహం

# జర్నలిస్టుల భారీ ధర్నా

తిరుపతి, నవంబర్ 08 :




చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరుపతి గాంధీ సర్కిల్ వద్ద స్థానిక జర్నలిస్టులు భారీ ధర్నా నిర్వహించారు. ఇటీవల విశాలాంధ్ర విలేకరులతో జరిగిన సంభాషణలో కలెక్టర్ జర్నలిస్టులపై అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు రావడంతో మీడియా వర్గాలు తీవ్రంగా స్పందించాయి. ప్రభుత్వ పనితీరుపై విమర్శాత్మకంగా వార్తలు రాయడం పత్రికా ప్రతినిధుల హక్కు అయినప్పటికీ, కలెక్టర్ ఆ స్వేచ్ఛను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారని మీడియా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడమే మా బాధ్యత. కానీ ప్రజల తరఫున పనిచేసే విలేకరులను అవమానించడం అప్రజాస్వామికం” అని ఏ.పీ.యు.డబ్ల్యూ.జె రిపోర్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో తిరుపతి, పలమనేరు, గూడూరు తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని “మీడియా అవమానం అంటే ప్రజా అవమానం”, “పత్రిక స్వేచ్ఛకు గౌరవం ఇవ్వాలి” అంటూ నినాదాలు చేశారు. . ఒకవేళ జర్నలిస్టులు తప్పు చేసి ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలే కానీ పర్సనల్గా పిల్లల విషయంలో మరియు దురుసుగా ప్రవర్తించడం సమంజసం కాదని ఏపీయూడబ్ల్యూజే రిపోర్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాలు కూడా కలెక్టర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాయి. కలెక్టర్ చేసిన తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అధికార యంత్రాంగం పత్రికా స్వేచ్ఛను గౌరవించాలన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన కలెక్టర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మీడియా వర్గాలు పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే ఇలాంటి ప్రవర్తనను భవిష్యత్తులో సహించబోమని స్పష్టం చేశాయి.

# కేసీఆర్ ముద్రను చెరిపే యత్నం

# నీ జేజమ్మతో కూడ కాదు

## – రేవంత్‌పై హరీశ్ రావు ఘాటు ట్వీస్ట్

తొవ్వ హైదరాబాద్, నవంబర్ 08 :




జూబ్లీహిల్స్ రోడ్‌షో నేపథ్యంలో ముఖ్య రాజకీయ వాగ్వాదం మరోసారి రద్దీగా మారింది. మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రజాసామరస్యానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు, “హైదరాబాద్ నగరంపై కేసీఆర్ వేసిన ముద్రను నీ జేజమ్మతో కూడ చెరపడం సాధ్యం కాదు” అని బుద్ధిమంతులా అవకాశ శక్తితో వ్యాఖ్యానించారు. హరీశ్ రావు తన వ్యాఖ్యలలో హైదరాబాదు అభివృద్ధి పనులకు సంబంధించిన అనేక అంశాలను గుర్తుచేసారు. తీగలవంతెనలు, టీహబ్, స్టీల్ బ్రిడ్జి, ఎస్టీపీలు వంటి మౌలిక నిర్మాణాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికే గుర్తుగా ఉంటాయని, వరద నివారణకు అవసరమైన ప్రణాళికలు కూడా పూర్వ వ్యవస్థే సిద్ధంచేశిందని అన్నారు. వరదలకు కారణం బద్ధకంగా నాలాలు పోరం చేయకపోవడం అని విశ్లేషిస్తూ దీనికి శ్రీరెవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కట్టుదిట్టంగానే ఆరోపించారు.ఉద్యోగాల నోటిఫికేషన్‌ల విషయంలో కూడా హరీశ్ రావు ఘాటు ప్రశ్నలు వేయగా, అసెంబ్లీలో పేర్కొన్న ‘జాబ్ క్యాలెండర్’ ప్రకారం ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదని, ఊతబుట్టకార్యాలు మాత్రమే జరిగి ఉపాధి ఇచ్చేందుకు చర్యలు కనిపించలేదని విమర్శించారు. ఆరు హామీల విషయంలో స్పష్టమైన చర్యలు లేకపోవడం ప్రజల పట్ల నిర్లక్ష్యమేనని ఆయన అన్నారు. ప్రైవేట్ కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో హరీశ్ రావు ప్రభుత్వం పై ఎద్దేవాలు చేశారు. గతంలో కరోనా సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా భారీ రీయింబర్స్‌మెంట్ చెల్లించిందని, ఇప్పుడు వస్తున్న వాదనలు తుల్యంగా నిలబడలేనివని ఆయన తెలిపారు. ఖర్చుల బకాయిలు, ప్రభుత్వ బిల్లుల విడుదలలపై పారదర్శకత కోరుతూ శ్వేత పత్రం విడుదలావిధంగా ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రాష్ట్ర ఉద్యోగుల పెండింగ్ వినియోగాలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేసి, ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డి.ఏలను తక్షణమే పరిష్కరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. “ఉద్యోగులను బ్లాక్‌మెయిల్ చేసే పదనిచ్చే విధానాలు త్వరలోనే నిలిచిపోదు” అని తెలిపారు.హరీశ్ రావు క్లిష్టమైన వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే సూచన కనిపిస్తోంది. రేవంత్ ప్రభుత్వం ఈ ఆరోపణలకు సమాధానం ఇవ్వకపోతే తదుపరి రాజకీయ ఒత్తిడులు తీవ్రత చెందే అవకాశమే అన్న విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.







# అక్రమ కేసులు పెట్టేవారిని వదిలిపెట్టను

## – పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ నేత విడదల రజని

## – టీడీపీ పోలీసుల డీఎస్పీపై పరువు నష్టం దావా దాఖలు చేస్తానన్న హెచ్చరిక

చిలకలూరిపేట, నవంబర్ 08 :



వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని తనపై నమోదైన కేసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ చిలకలూరిపేట పోలీసులను, టీడీపీ నాయకులను ఆక్షేపించారు. రాజకీయంగా తనను బలహీనపర్చే ఉద్దేశంతో అబద్ధపు కథనాలు సృష్టించి కేసులు బనాయించారని ఆరోపించారు. అక్రమంగా కేసులు పెట్టిన వారిని ఏమైనప్పటికీ వదిలిపెట్టబోనని ఆమె హెచ్చరించారు. మీడియాతో మాట్లాడుతూ రజని, “టీడీపీ, పోలీసులు కలిసి నా మీద కుట్ర పన్నారు. నిజానికి సంబంధం లేని కేసులో నన్ను లాగడం రాజకీయ ప్రతీకారం కాదా?” అని మండిపడ్డారు. తమ అనుచరుడిగా చూపిస్తూ కేసు పెట్టిన గణేశ్ చౌదరి టీడీపీ మద్దతుదారుడని ఆమె సాక్ష్యాలతో పేర్కొన్నారు. దర్శి టీడీపీ అభ్యర్థి తరఫున గణేశ్ ప్రచారం చేస్తున్న ఫోటోలు, 10 ఏళ్ల క్రితం పత్తిపాటి పుల్లారావు అనుచరుడని చెప్పి ఉద్యోగాల పేరుతో మోసం చేశాడనే ఫిర్యాదులను మీడియా ముందు ఉంచారు. “ఫిర్యాదుల్లో ఎక్కడా నా పేరు ఉండదు%ౌ% అయినా ఎందుకు నన్నే లక్ష్యంగా చేస్తున్నారు?” అని ప్రశ్నించారు. “పచ్చ చొక్కా వేసుకుని పనిచేసే డీఎస్పీలు” అంటూ రజని చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపేలా ఉన్నాయి. స్థానిక డీఎస్పీ కనీస విచారణ లేకుండా కేసులు పెట్టడం, రేషన్, గ్రావెల్ మాఫియా, పేకాట గ్యాంగులపై చర్యలు తీసుకోకుండా వైసీపీ శ్రేణులనే టార్గెట్ చేస్తుండటం తీవ్ర అన్యాయమని ఆమె ఆరోపించారు.ఈ వ్యవహారంపై చట్టపరంగా గట్టి పోరాటం చేసే సంకల్పాన్ని రజని వెల్లడించారు. సంబంధిత డీఎస్పీపై పరువు నష్టం దావా వేయడంతో పాటు మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్లను ఆశ్రయిస్తానని ప్రకటించారు. “సాక్ష్యాలు ???? నా దగ్గర ఉన్నాయి%ౌ% ఎవరి తప్పిదం అయినా బయటపెడతాను. తప్పు చేసే అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు” అని హెచ్చరించారు. తనపై ఇప్పటికే 7 కేసులు పెట్టినా భయపడలేదని, ప్రజల ఆశీర్వాదంతో, జగన్ మద్దతుతో చిలకలూరిపేట నుంచే మళ్లీ పోటీ చేసి గెలుస్తానని రజని ధీమా వ్యక్తం చేశారు. “ఒక మహిళా నాయకురాలిగా నేను ఎదగడం వాళ్లకు నచ్చడం లేదు. అందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారు” అని ఆమె వ్యాఖ్యానించారు.రజని ఆరోపణలపై టీడీపీ, పోలీసుల స్పందన ఇంకా వెలువడలేదు. అయితే ఈ ఆరోపణలు స్థానిక రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించాయి.

తొవ్వ ప్రాంతీయం , జాతీయం WWW.THOVVA NEWS.COM

## రేవంత్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని అయ్యప్ప స్వాముల ప్రత్యేక పూజలు




**కెసముద్రం,నవంబర్ 8:**
తొవ్వ:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం తాళ్లపూసపల్లి గ్రామ అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై నిండు నూరేళ్లు ఉండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో సంపన్నులై ప్రజలందరికీ సేవ చేయాలని పది సంవత్సరాలు ముఖ్య మంత్రిగా కొనసాగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నారు.ఈ సందర్భంగా పూజాలలో తాళ్ల పూసపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమరయ్య స్వామి,అల్లి అశోక్ స్వామి, అల్లాడివెంకన్న స్వామి, నల్ల శీను స్వామి, కాలేరు సుధీర్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొవ్వ:కేసముద్రం,నవంబర్ 8, :**
కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55 వ,జన్మదిన వేడుకలను కల్వల గ్రామంలో ఘనంగా నిర్వహించి గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో కార్యకర్తలు ఐక్యతతో ఉండాలని, రాబోయే ఎలక్షన్ లలో ఘన విజయం సాధించి ప్రజలకు అనేక రకాలుగా మేలు చేసే విధంగా కాంగ్రెస్ పరిపాలన ఉండాలని తెలుపారు. అదేవిధంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రభుత్వం చేపట్టినటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలె పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,దుసురు నాయక్,బండారు దయాకర్,బండారు వెంకన్న,రావుల మురళి, వేముల శ్రీనివాస్ రెడ్డి, బనిశెట్టి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఊరంతా నాటుకోడి పులుసే..!!

**తొవ్వ ,హనంకొండ ,నవంబర్ 06:**
ఆ ఊర్లో ఎవరింట్లో అయినా శనివారం నాటుకోడి పులుసు , లేదా ఫ్రాయ్ చేసుకొని మంచింగ్ లోకి ఉపయోగించుకున్నారు అసలే నాటుకోడి పై 400 కేజీ పలుకుతుంటే ఇంత ధర పెట్టి ఎలా కొన్నారని డౌట్ రావొచ్చు కానీ ఆవూర్లో ఈ నాటుకోళ్లని ఫ్రీ గా వచ్చినవే విషయంలోకి వెళితే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసిన వేలాది నాటుకోళ్లు.. ఎల్కతుర్తి – సిద్దిపేట జాతీయ రహదారి వెంబడి పెరుగులుపెట్టాయి సుమారు 2,000 కోళ్లు వదిలేసినట్లు అనుమానం. కోళ్లు పట్టుకునేందుకు పొలాలు, పత్తి చేన్లలో పరుగులు తీశారు గ్రామస్తులు. అదృష్టాన్ని బట్టి ఒక్కొక్కరికి రెండు కోళ్లు దొరకడం విశేషం కొంతవంది చేతికొచ్చినంత పట్టుకొని ఇంటివైపు పరుగులు.. మరికొందరు సంచుల్లో నింపుకొని వెళ్లిపోతూ.. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





## తన రాజకీయ భవిష్యత్ కన్నా
# ప్రజల భవిష్యత్ ముఖ్యం




### ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారు .
### నిరుద్యోగ,విద్యార్థి యువత తో కవిత చాయ్ పే చర్చ

**తొవ్వ ,హన్మకొండ ,నవంబర్ 09:**
జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డులో వర్సిటీ విద్యార్థులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చాయ్ పే చర్చ జరిపారు'శనివారం రాత్రి విద్యార్థులతో కలిసి చాయ్ తాగి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు, ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు ఇతర అంశాల గురించి చర్చించిన కల్వకుంట్ల కవిత గారు ఈ సందర్భంగా విద్యార్థులు స్పందిస్తూ.. జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ను గెలిపిస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామంటే నమ్మి మోసపోయామని పేర్కొన్నారు నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్.. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ల ప్రక్రియ పూర్తి చేసి అవన్నీ తాము ఇచ్చిన ఉద్యోగాలుగా చెప్పుకుంటుందన్నారు.నిరుద్యోగుల సమస్యలతో పాటు జోనల్ వ్యవస్థ అంశాలపై పోరాడాలని కవిత గారికి సూచించారు. రాష్ట్రంలో మళ్లీ అధికార మార్పిడి జరిగితేనే నిరుద్యోగుల జీవితాల్లో మార్పు వస్తుందని పలువురు విద్యార్థులు అన్నారు. కవిత రాజకీయాల్లోకి రావాలని.. వారికి తమ మద్దతు ఉంటుందని అన్నారు.తన రాజకీయ భవిష్యత్ కన్నా ప్రజలకు మంచి జరగాలన్నదే తన ఉద్దేశమని కవిత గారు ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై కచ్చితంగా పోరాటం చేస్తానని.. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



## - ఎస్టీ జాబితా నుంచి... లంబాడీలను తొలగించేందుకు ప్రభుత్వం కుట్ర
### ఢిల్లీ తెలంగాణ భవన్ ఎదుట గిరిజన సంఘాల ఆందోళన




**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 09:**
ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తోందని గిరిజన విద్యార్థి సంఘం, బంజారా జన సంఘం, లంబాడ హక్కుల పోరాట సమితి ఆందోళన వ్యక్తం చేశాయి. చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా లంబాడీలపై జరుగుతున్న కుట్రలు కుతంత్రాలును తిప్పి కొట్టాలని శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బంజారా జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గణేష్, వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈసందర్భంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడారు. లంబాడీలు, ఆదివాసుల మధ్య తెలంగాణ ప్రభుత్వం, మంత్రులు చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. లంబాడీల విషయంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, మాజీ ఎంపీ సోయం బాబూరావులు అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కుట్ర వెనక ఉన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలపై కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా నేతలను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గిరిజన నేతలు అక్బర్ రోడ్‌లోని ఏఐసీసీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఢిల్లీ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో తెలంగాణ భవన్ గేటు బయటే బైఠాయించారు. గిరిజన నేతలను పోలీసుల అదుపులోకి తీసుకొని వదిలిపెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు సోయం బాబు రావు, మంత్రి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలపై చర్యలు తీసుకోని, వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అక్బర్ రోడ్‌లోని ఏఐసీసీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్పుల శివ నాయక్, కృష్ణా నాయక్ కోటేష్ నాయక్, మల్లేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, బిక్షపతి నాయక్, మురళీ నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.